APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక

neelagirivartha@gmail.com




## తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం

### పోలీసు శాఖకు మొత్తం 15 రాష్ట్రపతి పతకాలు

**హైదరాబాద్,ఆగస్ట్14నీలగిరి వార్త:**

తెలంగాణ పోలీసు శాఖకు అరుదైన గౌరవం దక్కింది. 2026 స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర పోలీసు శాఖకు మొత్తం 15 రాష్ట్రపతి పతకాలు ప్రకటించారు. విధి నిర్వహణలో చూపిన ధైర్యసాహసాలు, అంకితభావం, విశిష్ట సేవలకు గుర్తింపుగా ఈ పతకాలను ప్రకటించారు. ...మిగతా 2 లో...

## సిఎం కనుసన్నల్లో నిషేధిత జాబితా

### బిజెపి ఎంపి ఈటెల రాజేందర్ విమర్శ



**హైదరాబాద్,ఆగస్ట్14నీలగిరి వార్త**

:తెలంగాణలోని పలువురు ఐఏఎస్ అధికారులపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్షన్‌లో భాగంగా కొంతమంది ఐఏఎస్ ఆఫీసర్లు ఉద్దేశపూర్వకంగా భూములను నిషేధిత జాబితాలో పెడుతున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి నుంచి లేదా అయనకు సంబంధించిన వారి నుంచి క్లారిఫికేషన్ వచ్చిన తరువాత వాటిని క్లియర్ చేస్తున్నారని చెప్పుకొచ్చారు. ఇది నేరుగా సీఎం కనుసన్నల్లోనే జరుగుతోందని ఆరోపణలు గుప్పించారు. భూముల విలువ ఎక్కువగా ఉన్నచోట ఈ తరహా దందా నడుస్తోందని ఎంపీ వ్యాఖ్యానించారు. ఇది కేవలం బాధితుల నుంచి డబ్బులు వసూలు చేయడంలో భాగమే అని అన్నారు. బాధితులు కాళ్లు అరిగేలా కలెక్టర్ కార్యాలయాలు, సబ్ రిజిస్టార్ ఆఫీస్‌ల చుట్టూ తిరుగుతున్నారని ఎంపీ ఈటల రాజేందర్ పేర్కొన్నారు.

## రాజగోపాల్ రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

### పార్టీ వేదికల్లో మాత్రమే చెప్పాలి పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్,ఆగస్ట్14నీలగిరి వార్త**

కాంగ్రెస్ పార్టీలో సీఎం సహా ఎవరికైనా ఒకటే గౌరవం ఉంటుందని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

...మిగతా 2 లో...



## దేశ విభజనతో ఎన్నో జీవితాలు చిన్నాభిన్నం

### పార్టిషన్ హరర్స్ రిమెంబరెన్స్ డే’పై మోడీ

**న్యూఢిల్లీ,ఆగస్ట్14నీలగిరి వార్త**

:దేశ విభజన ఎన్నో జీవితాలను చిన్నాభిన్నం చేసిందని ప్రధాని మోదీ అన్నారు.విభజన కారణంగా నష్ట పోయిన బాధితుల ధైర్యాన్ని ప్రధాని కొనియాడారు.

...మిగతా 2 లో...



### నేడు సంగారెడ్డిలో సిఎం చేతుల మీదుగా

# విడుదల

### ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు ట్యాంపరింగ్‌కు అవకాశం లేకుండా ఏర్పాటు



**సంగారెడ్డి,ఆగస్ట్14నీలగిరి వార్త**

ప్రజా పంపిణీ వ్యవస్థ మరింత స్మార్ట్‌గా మారు తోంది. తెలంగాణ ఆవిర్భావం తర్వాత రేషన్ కార్డులను పంపిణీ చేస్తామంటూ ఊరిస్తూ వచ్చారు. సంగారెడ్డిలో శనివారం పంద్రాగస్ట్ పురస్కరించుకుని సిఎం రేవంత్ రెడ్డి స్మార్ట్ కార్డును పంపిణీ చేయనున్నారు. అదేరోజు రాష్ట్రవ్యాప్తంగా మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికా రులు కార్డులు అందచేయనున్నారు. సంగారెడ్డిలో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేస్తున్నారు. స్తాని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి దగ్గరుండి ఏర్పాట్లు పరిశీలించారు. 12 ఏళ్లకు పైగా జిరాక్స్ కాగితాలే లబ్దిదారులకు రేషన్ కార్డులుగా ఉపయోగపడుతూ వచ్చాయి. జిరాక్స్ కాగితాలు చినిగిపోతూ ఇబ్బంది పడుతున్న లబ్దిదారులు రేషన్‌కార్డులు ఎప్పుడెప్పుడాని ఎదురుచూస్తున్న నేపథ్యంలో ప్రభుత్వం పంద్రాగస్టు రోజు నుంచి సరి కొత్త హంగులతో పీవీసీ స్మార్ట్ రేషన్ కార్డులను అందించడానికి శ్రీకారం చుట్టింది. ఇప్పటికే ముద్రణ పూర్తి చేసు కున్న స్మార్ట్ రేషన్ కార్డులు సిద్ధంగా ఉంచారు. స్వాతంత్య దినోత్సవం రోజున సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారం భించిన వెంటనే లబ్దిదారులకు పంపిణీ చేసేందుకు పౌరసరఫరాల శాఖ అధికార యంత్రాంగం అన్ని ఏర్పాట్లు చేసింది. గతంలో దారిద్య రేఖకు దిగువ ఉన్నవారికి తెలుపు రంగు కార్డులు, ఎగువనున్నవారికి గులాబీ రంగు కార్డులు ఉండేవి. గులాబీ రంగు కార్డుదారులకు బియ్యం మినహా ఇతర సరుకులు పంపిణీ చేసేవారు. రేషన్ దుకాణాల ద్వారా బియ్యం పంపిణీకి పరిమితం కావడంతో గత ప్రభుత్వం గులాబీ కార్డులను రద్దు చేసింది.ప్రజా పంపిణీ వ్యవస్థను మరింత పారదర్శకంగా, ఆధునికంగా మార్చే దిశగా ఎలాంటి ట్యాంపరింగ్ చేయడానికి వీలులేని విధంగా ఏటీఎం, పాన్‌కార్డు మాదిరిగా డిజిటలైజేషన్, స్మార్ట్ టెక్నాలజీ ఆధారితంగా పంపిణీ చేసే పీవీసీ కార్డు, చిప్, బార్‌కోడ్, డిజిటల్ వెరిఫికేషన్ వంటి టెక్నాల జీతో స్మార్ట్ రేషన్‌కార్డులు ముద్రించారు. కార్డు స్కాన్ చేయడంతో అందులో ఉన్న కుటుంబ సభ్యులకు పూర్తి సమాచారం వస్తుంది. ఆధునిక భద్రతా ఫీచ ర్లను పొందుపరచి స్మార్డ్ కార్డులు లబ్దిదారులను ఆగస్టు 15 స్వాతంత్య దినోత్సవం రోజు నుంచి లబ్దిదా రులకు చేరనున్నాయి. అంతే కాకుండా టీఎస్‌ఈపాస్ వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని కూడా స్మార్ట్ కార్డు తీసుకునే వీలు కల్పిస్తున్నారు. కొత్తగా అందించే స్మార్ట్ రేషన్ కార్డులు ముందు భాగంలో కుటుంబ యజమాని ఫొటో, రేషన్ కార్డు నంబర్, రేషన్ దుకాణం నంబర్ ముద్రిస్తారు. కార్డు వెనకవైపు కుటుంబ సభ్యుల వివరాల తో పాటు ఇతర అవసరమైన సమాచారాన్ని పొందుపరిచారు.



# నిరుపేద ఆర్యవైశ్య విద్యార్థినికి ఆర్థిక సహాయం

**ఉన్నత చదువులకు 43 వేల ఒక వంద ఆర్థిక సహాయం అందించిన దొడ్డి సుధాకర్ సంధ్యారాణి దంపతులు**

**ఉన్నత చదువులకు ఆర్థిక సహాయం అందించిన దంపతులకు కృతజ్ఞతలు తెలియజేసిన విద్యార్థిని అంజలి, తల్లిదండ్రులు**

దేవరకొండ నీలగిరి వార్త

పేదరికం కారణంగా విద్యకు దూరం కావద్దని ఒక సంకల్పంతో మంచి మనసున్న పట్టణానికి చెందిన దొడ్డి సుధాకర్ సంధ్యారాణి దంపతులు ఉన్నత చదువుల కోసం నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన విద్యార్థినికి 43 వేల,100 రూపాయల ఆర్థిక సహాయం అందించారు. దేవరకొండ పట్టణానికి చెందిన వరలక్ష్మి విశ్వనాథం ల పానుగంటి అంజలి డిగ్రీ బీఎస్సీ విద్యను అభ్యసించింది. అందుకుగాను గత మూడు సంవత్సరాలు క్రిందట అంజలికి ఫీజులు విద్యకు సంబంధించి దొడ్డి అశోక్ సహా పలువురి ఆర్థిక సహకారం అందించడంతో డిగ్రీ ని పూర్తి చేసింది. తిరిగి ఎంబీఏలో హైదరాబాదులోని ప్రముఖ సెయింట్ జోసెఫ్ కళాశాలలో ఐసెట్ ద్వారా సీటు సాధించిందని రెండు సంవత్సరాల ఎంబీఏ కోర్సు కు సంబంధించి సుమారు 70 వేల రూపాయలు అవుతుందని ఫోన్ ద్వారా దొడ్డి అశోకు తెలిపిందని పేర్కొన్నారు. ఫీజు రీయిర్మెంట్ 28 వేలు పోను 43 వేల ఒక వంద రూపాయలను శుక్రవారం విద్యార్థినికి దొడ్డి సుధాకర్ సంధ్యారాణి దంపతులు అందించి అంజలి విద్యను కొనసాగించాలని కోరారు.

### విద్యా దానం గొప్పదనం

పేదరికంతో ఉన్నత చదువులు చదివించలేని ఓ నిరుపేద ఆర్యవైశ్య కుటుంబానికి బాసటగా ఉంటామని గతంలో సైతం ఆర్థిక సహాయం అందించి



తిరిగి ఉన్నత చదువుల కోసం తామే ఆర్థిక సాయం అందిస్తామని ముందుకు వచ్చిన వారిని విద్యార్థిని తల్లిదండ్రులు చేతులెత్తి నమస్కరిస్తూ కృతజ్ఞతలు తెలియజేశారు.

### మానవత్వాన్ని చాటుకున్న దొడ్డి వారి కుటుంబం

అడిగిందే తడువుగా చివరి రోజున ఒకేసారి మొత్తం డబ్బులు అందించాలని అంజలి గురువారం వేడుకుందని శుక్రవారం ఫీజు చెల్లించాలని తెలపడంతో హైదరాబాదు నుండి వెంటనే అంజలని ఇంటికి పిలిపించుకొని అందుకు సంబంధించిన డబ్బును ఆన్లైన్ ద్వారా అందించడం జరిగిందని ఆలస్యం అవుతే ఐసెట్ ద్వారా వచ్చిన సీటును కోల్పోయే పరిస్థితి ఏర్పడేదని వివరించారు. దొడ్డి కుటుంబ సభ్యుల ముందు చూపు మానవత్వపు హృదయ ఆర్థిక సహాయానికి వెలకట్టలేంగతంలో సైతం విద్యార్థిని చివరి రోజు వారిని ఆర్జించడం జరిగిందని నేడు ఒకేసారి ఒకేరోజు ఫీజులు చెల్లించినట్లయితే సీటును పోయే పరిస్థితి ఏర్పడేదని అన్నారు. వారి ముందు చూపుతోనే తనకు సీటు లభించడం జరిగిందని తాను ఉన్నత చదువులు చదువుకుంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు దొడ్డి సుధాకర్ సంధ్యారాణి సృజన్ ,సుమంత్, రేష్మి లో ఉన్నారు.

# నాంపల్లి పోలీసులు స్పెషల్ డ్రైవ్

నాంపల్లి నీలగిరి వార్త ఆగస్టు 14:



మండల కేంద్రంలో నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడుపుతున్న వారిపై పోలీసులు ఉక్కుపాదం మోపారు. శుక్రవారం మండల కేంద్రంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రోడ్లపై ప్రమాదకర రీతిలో రాష్ డ్రైవింగ్ చేస్తున్న వాహనదారులతో పాటు, లైసెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్న మైనర్లను గుర్తించి, మొత్తం 14 బైకులను అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

ఈ సందర్భంగా అదుపులోకి తీసుకున్న మైనర్లు, రాష్ డ్రైవింగ్ చేసిన యువకులతో పాటు వారి తల్లిదండ్రులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమించినందుకు గానూ వారికి చట్టప్రకారం జరిమానాలు ఫైన్ విధించారు.తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా ఉండాలని ఈ సందర్భంగా ఎస్ఐ కె, లింగారెడ్డి మాట్లాడుతూమైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరమని స్పష్టం చేశారు. ఇకపై తల్లిదండ్రులు ఎవరైనా తమ మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే వారిపై కూడా కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. రోడ్లపై రాష్ డ్రైవింగ్ చేస్తూ ఇతరుల ప్రాణాలకు ముప్పు కలిగించే వారిని సహించేది లేదుఅని హెచ్చరించారు. ప్రజల రక్షణ కోసమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నామని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.







# ఏడవ వార్డులో మార్నింగ్ వాక్ విత్ పీపుల్ ఎమ్మెల్యే

**ప్రజా సమస్యలను తెలుసుకుంటూ వార్డులో ఎమ్మెల్యే బాలు నాయక్**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచడంతో పాటు సిసి రోడ్లు విద్యుత్తు లైట్లు డ్రైనేజీలు తో పాటు ఆహ్లాదాన్ని ఇచ్చే పార్కులను తులచమ్మకుంట అభివృద్ధి ఎస్టీపీలతో పాటు సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావాత్ బాలు నాయక్ అన్నారు. అభివృద్ధి పనులను ఒకవైపు సమీక్షిస్తూనే జరుగుతున్న పనులను పరిశీలించడం కోసం శుక్రవారం దేవరకొండ పట్టణంలోని ఏడవ వార్డులోని సిసి రోడ్ల పనులు ప్రజలతో నేరుగా మాట్లాడటం కోసం మార్నింగ్ వాక్ విత్ పీపుల్ ఎమ్మెల్యే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని అన్ని బజార్లలో పర్యటించి ప్రజలతో మాట్లాడి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. 7వ వార్డు కాలనీలో నిర్వహించిన "మార్నింగ్ వాక్ విత్ పీపుల్" కార్యక్రమంలోఈ సందర్భంగా రూ. ఒక కోటి 55లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్డును ఎమ్మెల్యే బాలునాయక్ ప్రారంభించారు. ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం కల్పించేందుకు ఈ అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే బాలునాయక్ తెలిపారు..ప్రజల అవసరాలకు అనుగుణంగా కాలనీలో మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేస్తామని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు..ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకునేందుకు నిర్వహిస్తున్న "మార్నింగ్ వాక్ విత్ పీపుల్" కార్యక్రమానికి స్థానిక ప్రజల నుంచి మంచి స్పందన లభించింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమీషనర్ రామదుర్గా రెడ్డి, దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్నమి శైలజ వెంకటేశ్వర్లు వార్డు కౌన్సిలర్ హనుమంతు సాయి చంద్ర గౌడ్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ కౌన్సిలర్ హనుమంతు వెంకటేష్ గౌడ్, దేవరకొండ మండల కాంగ్రెస్ పార్టీ



అధ్యక్షుడు మారపాకుల సురేష్ గౌడ్, వైస్ చైర్మన్ తబుసం, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మొహమ్మద్ నజీర్, కిన్నెర హరికృష్ణ, వార్డు కౌన్సిలర్లు, మునిసిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, స్థానిక వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఆగష్టు 15అకృతిలో ఆకట్టుకున్న లక్ష్మి దేవి పల్లి నరేంద్ర విద్యార్థులు

నీలగిరి వార్త

కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లక్ష్మీదేవి పల్లి గ్రామం నరేంద్ర విద్యాలయం హై స్కూల్ విద్యార్థులు15 ఆగస్టు ఆకృతిలో ఆకట్టుకున్నారు. నేటి స్వాతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పాఠశాలకు చెందిన విద్యార్థులు వివిధ సంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా శుక్రవారం 15వ ఆగస్టు ఆకృతిలో క్రమశిక్షణ పద్ధతిలో ఆకట్టుకున్నారు. విద్యార్థులకు స్వాతంత్ర దినోత్సవ యొక్క ప్రత్యేకతను తెలుసుకోవడం కోసం, దేశ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుల గుర్తింపుగా ఈ ఆకృతి నిలుస్తుందని పాఠశాల యాజమాన్యం గంగాధర రాజేశం, గుజ్జుల గోపాల్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆశాభావం వ్యక్తం చేశారు.



# పట్టణ అభివృద్ధి పనులకు ప్రాధాన్యత ఇవ్వాలి

**ఎమ్మెల్యే బాలు నాయక్**

**మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, విద్యుత్‌పై సమీక్ష**

దేవరకొండ నీలగిరి వార్త

దేవరకొండ మున్సిపాలిటీ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ హాజరై పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. మున్సిపాలిటీ పరిధిలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులపై అధికారులు, మున్సిపల్ సభ్యులతో సమీక్షించారు.

సమావేశంలో ప్రధానంగా సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సరఫరా, వీధి దీపాలు, విద్యుత్ లైన్లు, పారిశుధ్య నిర్వహణ, డంపింగ్ యార్డు, ఎస్‌టీపీ (వెట్‌వెల్స్), మున్సిపల్ పార్కుల అభివృద్ధి తదితర అంశాలపై చర్చించారు.పట్టణంలోని పలు ప్రాంతాల్లో అవసరమైన రోడ్ల నిర్మాణం, మరమ్మతులు చేపట్టడంతో పాటు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని సమావేశంలో చర్చించారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు నిరంతర విద్యుత్, వీధి దీపాల సౌకర్యం కల్పించేలా అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు.అలాగే 1.50 ఎంఎల్‌డీ సామర్థ్యం కలిగిన ఎస్‌టీపీ, వెట్‌వెల్‌లకు సంబంధించిన పనులు పట్టణంలోని పలు ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ, డంపింగ్ యార్డు అభివృద్ధి తదితర అంశాలను కూడా సమావేశంలో సమీక్షించారు. మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు పరిశుభ్రమైన, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పారిశుధ్య కార్యక్రమాలను మరింత పటిష్టంగా నిర్వహించాలని చర్చించారు.పట్టణంలో జంతు జనన నియంత్రణ కేంద్రం ఏర్పాటుకు సంబంధించిన అంశంతో పాటు వీధి కుక్కల నియంత్రణ, జంతు సంక్షేమ చర్యలపైనా సమావేశంలో చర్చ జరిగింది. పట్టణ ప్రజలకు ఇబ్బందులు కలగకుండా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ మాట్లాడుతూ దేవరకొండ పట్టణ




అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోంది. ప్రజలకు అవసరమైన మౌలిక వసతులను గుర్తించి దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నాం. రోడ్లు, డ్రైనేజీలు, తాగునీరు, విద్యుత్, పారిశుధ్యం వంటి ప్రాథమిక సౌకర్యాల విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలిఅని అన్నారు .ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. దేవరకొండ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందించేందుకు కృషి చేస్తున్నాం. మున్సిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి సమస్యకు పరిష్కారం చూపాలిఅని ఎమ్మెల్యే బాలు నాయక్ పేర్కొన్నారు.సర్వసభ్య సమావేశంలో మున్సిపల్ కమిషనర్, రామ దుర్గా రెడ్డి, మున్సిపల్ ఏఈ రాజు, అధికారులు, ఛైర్పర్సన్ పున్న శైలజ–వెంకటేశ్వర్లు, మహ్మద్ జూవేరియా జువేరియా తబస్సుం–సమీర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పాల్గొని పట్టణ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.

# నాలుగు పశువులు చోరీ.. ఆరుగురు నిందితులు అరెస్ట్

నీలగిరి వార్త

తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నాలుగు పశువులను చోరీ చేసిన ఆరుగురు నిందితులను పోలీసులు పట్టుకుని అరెస్టు చేశారు. గోపాలరావుపేట గ్రామానికి చెందిన తుపాకుల తిరుపతికి చెందిన నాలుగు పశువులు చోరీకి గురికావడంతో ఆయన తాండూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.ఫిర్యాదు అందుకున్న సీఐ దేవయ్య ఆదేశాల మేరకు ఎస్ఐ ప్రసాదరావు ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పశువుల చోరీకి పాల్పడిన వ్యక్తులపై నిఘా ఏర్పాటు చేసి విచారణ చేపట్టారు. ఈ క్రమంలో గోపాలరావుపేటకు చెందిన బుర్రా భీమేశ్, పులికుంట గ్రామానికి చెందిన ఆత్రం శ్రీకాంత్, టేకం పోశం, గోగర్ల తిరుపతి, కమ్మరి కిష్టయ్య, సుంకే అంజన్నలను నిందితులుగా గుర్తించారు.ఆరుగురు నిందితులను అదుపులోకి తీసుకుని విచారించగా, తామే నాలుగు పశువులను చోరీ చేసినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు. దీంతో నిందితులను అరెస్టు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టారు.ఈ కేసును సీఐ దేవయ్య పర్యవేక్షణలో ఎస్ఐ ప్రసాదరావు, పోలీసు సిబ్బంది దర్యాప్తు చేసి నిందితులను పట్టుకున్నట్లు తెలిపారు.



# ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే 'కళ్యాణ లక్ష్మి'పై స్టే బిఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్ ధ్వజం

నాంపల్లి నీలగిరి వార్త ఆగస్టు 14:

కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్య వైఖరి వల్లే పేదలకు ఆసరాగా నిలిచే 'కళ్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాలపై న్యాయస్థానం స్టే విధించిందని బిఆర్ఎస్ యువ నాయకులు బుడిగపాక గోవర్ధన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు.సమాజంలోని పేదింటి ఆడబిడ్డలకు ఈ పథకాల ఫలాలు అందకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు.కౌంటర్ దాఖలు చేయడంలో హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి ఉన్నత న్యాయస్థానం పలుమార్లు అవకాశం ఇచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడం వారి నిర్లక్ష్యానికి, అలసత్వానికి ప్రత్యక్ష నిదర్శనమని గోవర్ధన్ విమర్శించారు.స్టే ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలిఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఉన్నత న్యాయస్థానంలో బలమైన కౌంటర్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ పథకాలపై ఉన్న స్టే ఎత్తివేసేలా చట్టపరమైన చర్యలు తీసుకుని, పేద కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు.

# స్వాతంత్ర్య సమరయోధులకు నాట్య నీరాజనం.

నీలగిరి వార్త

వంద ప్రపంచ రికార్డులను సాధించిన ఆర్.కె. కళా సాంస్కృతిక ఫౌండేషన్ ఆధ్వర్యంలో 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరిస్తూ ప్రత్యేక నాట్య ప్రదర్శనలు నిర్వహించనున్నారు. రవీంద్రభారతిలో జరిగే ఈ కార్యక్రమానికి పెద్దపల్లి జిల్లా ముస్త్యాల మాజీ సర్పంచ్, అంతర్జాతీయ అవార్డు గ్రహీత రామగిరి లావణ్య గౌరవ అతిథిగా హాజరుకానున్నారు. సమాజ సేవలో భాగంగా సుమారు 2 వేల మంది స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలను సేకరించిన ఆమె సేవలను నిర్వాహకులు కొనియాడారు.దేశభక్తి, జాతీయ సమైక్యత, స్వాతంత్ర్య స్ఫూర్తిని చాటేలా కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఫౌండేషన్ ప్రతినిధులు తెలిపారు. కళాకారులు, సాంస్కృతిక ప్రముఖులు, సామాజిక సేవకులు, సమరయోధుల కుటుంబ సభ్యులు పాల్గొననున్నారు.

# ఘనంగా ప్రముఖ వ్యాపార వేత్త రక్తపు నరసింహ గౌడ్ జన్మదిన వేడుకలు.

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

హౌస్ అఫ్ స్పీరిట్ గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత రక్తపు నరసింహ గౌడ్ జన్మదిన వేడుకలు కొండాపూర్ లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కనకమామిడి నరేందర్ గౌడ్ హాజరై నరసింహ గౌడ్ ను పూలమాలతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ప్రముఖులు అశోక్ గౌడ్ ,దొంతి లక్ష్మీనారాయణ గౌడ్, రాచమల్ల ఓం ప్రకాష్ గౌడ్, బాలింగ్ యాదగిరి గౌడ్, ఉప్పల ఏకాంత్ గౌడ్ ,రక్తపు కృష్ణ గౌడ్, విక్రమ్ గౌడ్ ,సందీప్ గౌడ్ , పవన్ ముదిరాజ్, నరేష్ రాజ్, జే.పీ.రాజు లక్ష్మీకాంత్ రెడ్డి, బాలరాజు గౌడ్, రవి గౌడ్, రాము గౌడ్, వేణుగోపాల్ గౌడ్,సాయి గౌడ్, వెంకటేష్ శ్రీకాంత్, మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొని జన్మదిన వేడుకల సందర్భంగా ఘనంగా శుభాకాంక్షలు తెలియజేశారు.



# ఘనంగా హర్ ఘర్ తిరంగా పాదయాత్ర

**మియాపూర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్, రంగారెడ్డి డిస్ట్రిక్ట్ కౌన్సిల్ మెంబర్ గుండె గణేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త.**

80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని, భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న "హర్ ఘర్ తిరంగా" కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజు మియాపూర్ డివిజన్‌లో భారీ పాదయాత్ర నిర్వహించడం జరిగింది మియాపూర్ డివిజన్ పరిధిలో ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ప్రభాకర్ యాదవ్ , భాస్కర్ రెడ్డి , వసంత్ కుమార్ యాదవ్, ఆర్ నాగేశ్వర్ గౌడ్, కే మనోహర్, కే రాఘవేంద్రరావు, రాజశేఖర్, జిల్లా నాయకులు అనిల్ గౌడ్, విజేందర్ సింగ్, కుమారస్వామి, రత్నకుమార్, శేర్లింగంపల్లి సీనియర్ నాయకులు ఆకుల మహేష్ ముదిరాజ్, కోటేశ్వరరావు, రాజేష్ గౌడ్, శ్రీను, రాము కార్యకర్తలు, యువ నాయకులు మరియు దేశభక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తి భావాన్ని చాటాలని ప్రజలకు పిలుపునిచ్చారు.దేశం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయులను స్మరించుకుంటూ జాతీయ జెండా గౌరవాన్ని ప్రతి ఇంటికి చేర్చుదాం దేశభక్తిని ప్రతి హృదయంలో నింపుదాం అని తెలిపారు.



# ఎల్లకొండ గ్రామంలో విద్యార్థులకు యూనిఫామ్ లు పంపిణి

**విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యం ఆహారంపై శ్రద్ధ పెట్టాలి**

**ఎల్లకొండ గ్రామ సర్పంచ్ కావలి కొండల్ యాదవ్**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ మండలం**

నవాబుపేట మండల కేంద్రంలోని ఎల్లకొండ గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు గ్రామ సర్పంచ్ కొండల్ యాదవ్ చేతుల మీదుగా స్కూల్ యూనిఫామ్ లను పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా విద్యార్థులతో కాసేపు సరదాగా ముచ్చటించి సర్పంచ్ వారు చదువుల గురించి పాఠశాలలో ఎదుర్కొంటున్న సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు విద్యార్థులు క్రమశిక్షణతో పాటు చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అలాగే చదువుతోపాటు పౌష్టికాహారం తీసుకోవడం ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపడం చాలా ముఖ్యమని విద్యార్థులకు సూచించారు పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాల కల్పనకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకటయ్య. విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







# కరెంట్ లేక అంధకారంలో కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి అత్యవసర చికిత్సకు అంతరాయం..

**అధికారుల నిర్లక్ష్యంపై బీఆర్ఎస్ పార్టీ నేతల ఆగ్రహం..**

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త..**

శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆస్పత్రిలో అత్యవసర వైద్య సేవలు కొనసాగుతున్న సమయంలో విద్యుత్ లేకపోవడం తీవ్ర ఆందోళన కలిగించే విషయమని పేర్కొన్నారు. కోవిడ్ ఓపీ, ఆయుష్ ఓపీతో పాటు వివిధ వైద్య విభాగాలు కొనసాగుతున్న నేపథ్యంలో విద్యుత్ అంతరాయం వల్ల రోగులకు అసౌకర్యం కలగడమే కాకుండా అత్యవసర చికిత్సలకు కూడా ఆటంకం కలిగే




ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వ ఆస్పత్రులలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, జనరేటర్లు అందుబాటులో ఉంచాల్సిన బాధ్యత అధికారులపై ఉందని తెలిపారు. కరెంట్ లేక రోగులు చీకట్లో ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోకపోవడం దారుణమన్నారు. కరెంట్ లేక అత్యవసర చికిత్సను ఎలా అందిస్తారు? ప్రభుత్వ ఆస్పత్రిలో రోగుల ప్రాణాలకు



విలువ లేదా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మాజీ కార్పొరేటర్ బొబ్బ నవతారెడ్డి మాట్లాడుతూ.. కొండాపూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అత్యవసర వైద్య సేవలకు విద్యుత్ అంతరాయం కలగకుండా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. రోగుల ప్రాణాలతో చెలగాటమాడకుండా వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు రవి యాదవ్,విజయ్ రెడ్డి, మిద్దెల మల్లారెడ్డి, పొట్ల నరేందర్ యాదవ్, ఎం.డి. అల్లావుద్దీన్ పటేల్, మమత, సంతోష్,అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# అమలు కాని హామీలు ఇచ్చి అడ్డదారిలో గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి సర్కార్.





.

**సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేశం గౌడ్.**

**హయత్ నగర్ నీలగిరి వార్త :**

2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ యువతకు అనేక హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చి నిరుద్యోగుల జీవితాలతో ఆటలాడుతూ జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామనే హామీని తుంగలో తొక్కారు ఉద్యోగం లేదా జీవనోపాధి లభించే వరకు నిరుద్యోగ భృతి ఒక్కొక్కరికి 4,000 రూపాయలు ఇస్తామని హైదరాబాద్ యూత్ డెకరేషన్ లో పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ బ్యాక్లాగ్ పోస్టులకు కూడా భర్తీ చేస్తామని హామీ ఇచ్చారు. ఇచ్చిన హామీలో రెండు లక్షల ఉద్యోగాల్లో ఇప్పటివరకు ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేశారు. ప్రతి సంవత్సరం జూన్ రెండవ తారీఖున జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను మోసం చేస్తున్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. ఇంతవరకు దాని ఊసే లేదు నిరుద్యోగుల జీవితాలతో రాజకీయాల చేయకుండా... యువత స్వయం ఉపాధికి పది లక్షల వడ్డీ లేని రుణం వెంటనే ప్రకటించాలని.. .. ప్రతి సంవత్సరం మీరు సమర్పించే బడ్జెట్లో విద్యా ఉద్యోగం నిరుద్యోగ భృతి మరియు వడ్డీ లేని జీవనోపాధి కి పది లక్షల రూపాయలకు సంబంధించి ఎలాంటి కేటాయింపులు జరగకపోవడం నిరుద్యోగులను మోసం చేయడమేనని ... హామీలు.. నోటిఫికేషన్లు.. పరీక్షలు.. ఫలితాలు.. నియామకాలు.. ఈ ఐదు అంశాలపై కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రం విడుదల చేయాలని...

**హామీ ఇచ్చింది ఎవరు?**

**ఓట్లు అడిగింది ఎవరు?**

**అధికారంలో ఉన్నది ఎవరు?**

ఇప్పుడు సమాధానం చెప్పాల్సింది ఎవరు? నిరుద్యోగుల హక్కుల కోసం ప్రశ్నించడం మా బాధ్యత.. గడిచిన రెండున్నర సంవత్సరాల నుండి విద్యాశాఖకు ఎడ్యుకేషనల్ మినిస్టర్ లేకపోవడం శోచనీయం.. వీటన్నిటిపై తక్షణమే స్పందించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు నిరుద్యోగుల మరియు వారి తల్లిదండ్రుల ఆశలు, ఆశయాలపై నీళ్లు చల్లవద్దని వద్దని ఈ విషయాలపై తక్షణమే స్పందించాలని లేనియెడల మా సంస్థ జాతీయ చైర్మన్ అయినటువంటి డాక్టర్ చంటి ముదిరాజ్ ఆధ్వర్యంలో నిరుద్యోగులతో పెద్ద ఎత్తున అసెంబ్లీని ముట్టడిస్తామని హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలోని కార్యవర్గ సమావేశంలో పాల్గొన్న జాతీయ చైర్మన్ డాక్టర్ చంటి ముదిరాజ్ తెలియజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షురాలు సురా స్రవంతి జాతీయ ఉపాధ్యక్షులు కట్టెకోలు గోపీనాథ్ గౌడ్, జాతీయ సహాయ కార్యదర్శి సందీప్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి నవీన్ గౌడ్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# నారెగూడ అంగన్వాడీ టీచర్ రాజీనామా.

# ఆమోదంలో జాప్యంపై అనుమానాలు..!!

**ఎస్ఐఆర్‌కు ముందే రాజీనామా.. మళ్లీ విధుల్లో చేరేందుకు పైరవీలు**

**రెండు నెలలుగా అంగన్వాడీ కేంద్రం మూత.. గ్రామస్తుల ఆందోళన.**

**నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట మండలం**

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఓటరు జాబితా సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్)కు కొద్ది రోజుల ముందే నవాబుపేట్ మండలం నారెగూడ గ్రామ అంగన్వాడీ టీచర్ ఎల్లమ్మ తన పదవికి స్వచ్ఛందంగా రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. ఎస్ఐఆర్ ప్రక్రియ సమయంలో అంగన్వాడీ టీచర్ అందుబాటులో లేకపోవడంతో అధికారులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు సమాచారం. ఈ నేపథ్యంలో తహసీల్దార్ బుచ్చయ్య గ్రామానికి చేరుకుని సర్పంచ్, గ్రామస్తులతో చర్చించిన అనంతరం అదే గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ కృష్ణతో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేయించినట్లు తెలిసింది. ఎస్ఐఆర్‌కు ముందు రాజీనామా చేయడంతో ఆమెపై చర్యలు తీసుకోవాలని వికారాబాద్ ఆర్డీవోకు సిఫారసు చేసినట్లు అధికారులు పేర్కొంటున్నారు.

**ఎస్ఐఆర్ అనంతరం విధుల్లో చేరేందుకు ప్రయత్నాలు?**

ఓటరు సవరణ కార్యక్రమానికి సుమారు పది రోజుల ముందే రాజీనామా చేసిన అంగన్వాడీ టీచర్ ఎల్లమ్మ, ఎస్ఐఆర్ ప్రక్రియ పూర్తయిన అనంతరం తిరిగి విధుల్లో చేరేందుకు అధికారులను సంప్రదిస్తున్నట్లు సమాచారం. అయితే రాజీనామా చేసి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటివరకు రాజీనామా ఆమోదం కాకపోవడంపై గ్రామస్తులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు.
అధికారుల సమాధానాల్లో స్పష్టత కరువు
రాజీనామా విషయమై సీడీపీఓ శ్రీలతను సంప్రదించగా, ఈ విషయంపై డీడబ్ల్యూఓ కాంతారావుకు నివేదించినట్లు తెలిపినట్లు సమాచారం. మరోవైపు సంబంధిత డీడబ్ల్యూఓను సంప్రదించగా, సీడీపీఓ కార్యాలయం నుంచి రాజీనామా లేఖ తమకు ఇంకా అందలేదని చెప్పినట్లు తెలిసింది. బాధ్యత వహించాల్సిన అధికారులు పరస్పర విరుద్ధంగా సమాధానాలు ఇస్తుండటంతో గ్రామస్తుల్లో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**రెండు నెలలుగా అంగన్వాడీ కేంద్రానికి**



**తాళం**

టీచర్ రాజీనామా చేసినప్పటి నుంచి నారెగూడ అంగన్వాడీ కేంద్రం రెండు నెలలుగా మూతపడిందని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. దీంతో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందాల్సిన పాలు, గుడ్లు, బాలామృతం తదితర పౌష్టికాహార సరుకులు సక్రమంగా అందడం లేదని వారు పేర్కొంటున్నారు. అంగన్వాడీ కేంద్రానికి టీచర్ రావడం లేదని, సరుకులు కూడా పంపిణీ చేయడం లేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు.

**రాజకీయ ఒత్తిళ్లపై ఆరోపణలు..!!**

రాజీనామా చేసిన అంగన్వాడీ టీచర్ తిరిగి విధుల్లో చేరేందుకు పలువురు రాజకీయ నాయకుల ద్వారా అధికారులపై ఒత్తిడి తీసుకొస్తున్నట్లు గ్రామంలో చర్చ జరుగుతోంది. అయితే ఈ ఆరోపణలను సంబంధిత అధికారులు స్పష్టంగా ఖండించాల్సి ఉంది. రాజీనామా ఆమోదంపై జాప్యం ఎందుకు జరుగుతోంది? కొత్త అంగన్వాడీ టీచర్‌ను ఎందుకు నియమించలేదు? అనే ప్రశ్నలు గ్రామస్తుల నుంచి వినిపిస్తున్నాయి.

**ఉన్నతాధికారులు స్పందించాలి..!!**

నారెగూడ అంగన్వాడీ కేంద్రం పరిస్థితిపై ఉన్నతాధికారులు వెంటనే విచారణ చేపట్టి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని గ్రామస్తులు కోరుతున్నారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు అందాల్సిన పౌష్టికాహారం నిలిచిపోకుండా తక్షణ చర్యలు తీసుకుని అంగన్వాడీ కేంద్రాన్ని పునరుద్ధరించాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# మొక్క నాటడం కాదు.. రేపటి తరానికి ఊపిరి పోయడం!

**'ప్రతి ఇంటికి ఒక మొక్క.. ప్రతి ఎకరానికి ఒక చెట్టు'తో పెద్దకడబూరులో పచ్చదనం ఉద్యమం**

**టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి ఎన్. రమాకాంత్ రెడ్డి**

పెద్దకడబూరు, ఆగస్టు 14: పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటడమే కాకుండా, వాటిని చెట్లుగా ఎదిగే వరకు సంరక్షించడమే అసలైన బాధ్యత అని టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి ఎన్. రమాకాంత్ రెడ్డి అన్నారు. 'ప్రతి ఇంటికి ఒక మొక్క.. ప్రతి ఎకరానికి ఒక చెట్టు' అనే లక్ష్యంతో పెద్దకడబూరులో విస్తృతంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రమాకాంత్ రెడ్డి మొక్కలు నాటి, ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు. ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాల్లో, రైతులు పొలాల గట్ల వెంట మొక్కలు నాటి వాటిని క్రమం తప్పకుండా సంరక్షించాలని సూచించారు. పచ్చదనం పెరిగితే స్వచ్ఛమైన గాలి అందడంతో పాటు భూగర్భ జలాల పరిరక్షణ, కాలుష్య నియంత్రణకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.

"మొక్కను నాటడం ఒకరోజు పని.. దాన్ని చెట్టుగా పెంచడం నిరంతర బాధ్యత. మనం మొక్కలను కాపాడితే.. అవే భవిష్యత్‌లో మనల్ని కాపాడతాయి" అని రమాకాంత్ రెడ్డి పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణ కేవలం ప్రభుత్వ కార్యక్రమంగా కాకుండా ప్రతి కుటుంబం సామాజిక బాధ్యతగా స్వీకరించాలని పిలుపునిచ్చారు.

**ఇంటింటికీ మొక్కల పంపిణీ**



పెద్దకడబూరు మండలంలోని బీసీ కాలనీ, చౌడేశ్వరి ఆలయ పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటడంతో పాటు ప్రతి ఇంటికీ మొక్కలను పంపిణీ చేశారు. వాటి వల్ల కలిగే పర్యావరణ ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. మొక్కలు నాటిన తర్వాత నీరు పోయడం, పశువుల నుంచి రక్షించడం వంటి అంశాల్లోనూ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**అధికారులు, సిబ్బంది భాగస్వామ్యం**

వీజీ రామ్ రాంజీ పథకం ఏపీఓ చంద్రశేఖర్, ఇంజనీర్ ఖాదర్ బాషా, ఫీల్డ్ అసిస్టెంట్ ఎం. రామన్న ఆధ్వర్యంలో కార్యక్రమం జరిగింది. అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని వివిధ ప్రాంతాల్లో మొక్కలు నాటారు.

"ఒక్క మొక్క.. ఒక కుటుంబానికి నీడ, ఒక గ్రామానికి పచ్చదనం, భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవనం" అనే సంకల్పంతో పచ్చదనం పెంపునకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కార్యక్రమంలో పిలుపునిచ్చారు.

# ఐ. పంగిడిలో 'ఇంటింటికీ కూటమి ప్రభుత్వం' కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు మండలం ఐ. పంగిడి గ్రామం 1వ వార్డు గాంధీబొమ్మ సెంటర్లో శుక్రవారం 'ఇంటింటికీ కూటమి ప్రభుత్వం' కార్యక్రమం నిర్వహించారు. కొవ్వూరు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఏఎంసీ డైరెక్టర్ జొన్న బాలకృష్ణ ఆధ్వర్యంలో కూటమి నాయకులు ఇంటింటికీ తిరిగి కూటమి ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి గత రెండు సంవత్సరాలలో రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలతో కూడిన కరపత్రాలను ప్రజలకు అందజేశారు. రెండు సంవత్సరాల కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను స్థానిక సమస్యలుగా నమోదు చేసుకుంటూ, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకుంటామని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో జొన్న బాలకృష్ణ, పెరుగు శివ పెరుగు పోతురాజు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పరిపాలన సాగిస్తోందని తెలిపారు. గత రెండు సంవత్సరాల కాలంలో ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, సంక్షేమానికి మరియు అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ఎలాంటి అవినీతికి తావులేకుండా నేరుగా అందుతున్నాయని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కూటమి నాయకులు పెరుగు పోతురాజు, పెరుగు శివ, కొనగళ్ళ రాజేష్, మారిశెట్టి సాయి, ఆత్కూరి నాగేంద్రబాబు, బొంతా చిన్నా తదితరులు పాల్గొన్నారు.



# జెండా ఎగురుతోంది.. కానీ మా గొంతుకు అధికారం ఎప్పుడు?

**80 ఏళ్ల స్వాతంత్ర్యంలోనూ మాదిగలకు రాజకీయ నిర్ణయాల్లో సముచిత స్థానం లేదని ఎమ్మార్పీఎస్ ఆవేదన**

పెద్దకడబూరు, ఆగస్టు 14: దేశం స్వాతంత్ర్యాన్ని జరుపుకుంటున్న వేళ.. అణగారిన వర్గాలకు రాజకీయ స్వేచ్ఛ, సమాన అవకాశాలు ఎంతవరకు అందాయనే ప్రశ్నను ఎమ్మార్పీఎస్ ముందుకు తెచ్చింది. 80 ఏళ్ల స్వాతంత్ర్యం పూర్తయినా పెద్దకడబూరు మండలంలోని మాదిగలకు రాజకీయ నిర్ణయాల్లో ఆశించిన స్థాయిలో ప్రాతినిధ్యం దక్కడం లేదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు బింగం యేసు రాజు మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దకడబూరులో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో మాదిగల ఓట్లు, పార్టీ కార్యక్రమాల్లో వారి భాగస్వామ్యం అవసరమవుతున్నా.. నాయకత్వం, పదవులు, నిర్ణయాధికారం విషయంలో మాత్రం తగిన అవకాశాలు కల్పించడం లేదని విమర్శించారు. జనాభా, ఓటు శక్తికి అనుగుణంగా రాజకీయ అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. "మాకు రాజకీయాల్లో భాగస్వామ్యం మాత్రమే కాదు.. నిర్ణయం తీసుకునే స్థాయిలో స్థానం కావాలి" అని ఆయన స్పష్టం చేశారు. మాదిగలకు ఎన్నికల్లో పోటీ చేసే అవకాశాలతో పాటు పార్టీ పదవులు, నాయకత్వ బాధ్యతల్లోనూ సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. దళితులపై దాడులు, దౌర్జన్యాలు జరిగినప్పుడు రాజకీయాలకు అతీతంగా బాధితులకు అండగా నిలవాలని, ఎస్సీ, ఎస్టీ చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని అన్నారు. మాదిగ కాలనీల అభివృద్ధికి కేటాయిస్తున్న నిధులపై పూర్తి పారదర్శకత ఉండాలని, నిధుల వినియోగంపై సామాజిక ఆడిట్, ప్రజా పర్యవేక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. మాదిగ యువత విద్య, ఉద్యోగం, ఉపాధితో పాటు రాజకీయ చైతన్యం పెంచుకుని నాయకత్వం వైపు అడుగులు వేయాలని బింగం యేసు రాజు మాదిగ పిలుపునిచ్చారు. "స్వాతంత్ర్య వేడుకల్లో జెండా ఎగురవేయడం ఎంత ముఖ్యమో.. ప్రతి వర్గానికి సమాన గౌరవం, అవకాశం, రాజకీయ ప్రాతినిధ్యం కల్పించడం అంతే ముఖ్యం" అని ఆయన అన్నారు. మాదిగల రాజకీయ సాధికారతపై అన్ని



# కొవ్వూరులో తిరంగా ర్యాలీ దేశభక్తి చాటిన కూటమి శ్రేణులు

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం కొవ్వూరు పట్టణంలో భారీ జాతీయ జెండాతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. కొవ్వూరు మున్సిపల్ కార్యాలయం నుంచి ఆర్డివో కార్యాలయం వరకు జాతీయ జెండాలను చేతబూని, దేశభక్తి నినాదాలతో నాయకులు, విద్యార్థులు ప్రజలు పెద్ద సంఖ్యలో కదిలారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పాల్గొని, ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన మహనీయుల త్యాగాలను నేటి యువత నిత్యం స్మరించుకోవాలని పిలుపునిచ్చారు. ఎంతో మంది వీరుల పోరాట ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాయువులు పీల్చుకుంటున్నామని ఆయన కొనియాడారు. జాతీయ జెండా మనందరి గౌరవానికి, దేశ ఐక్యతకు ప్రతీక అని పేర్కొంటూ ప్రతి ఒక్కరిలో దేశభక్తి స్ఫూర్తిని నింపారు. ఈ తిరంగా ర్యాలీలో టుమెన్ కమిటీ సభ్యులు కంఠమణి రామకృష్ణ, జనసేన ఇంచార్జ్ టీవీ రామారావు మాజీ మున్సిపల్ చైర్మన్లు సూరపనేని చిన్ని భావన రత్నకుమారి బిజెపి జిల్లా అధ్యక్షులు పిక్కి నాగేంద్ర బోడపాటి ముత్యాలరావు కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువత మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని జాతీయ సమైక్యతను చాటారు. పట్టణంలో సాగిన ఈ ర్యాలీ దారి పొడవునా దేశభక్తి గీతాలు మరియు నినాదాలతో మార్మోగింది.



# శ్రావణ శోభలో గ్రామ దేవతలకు విశేష పూజలు..

**కరణం కుటుంబం ప్రత్యేక మొక్కులు**

పెద్దకడుబూరు: శ్రావణమాసం శుక్లపక్ష విదియ సందర్భంగా పెద్దకడుబూరు గ్రామంలో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. గ్రామ ప్రజల ఆరాధ్య దైవాలైన శ్రీశ్రీ మారెమ్మ అవ్వ, సుంకులమ్మ దేవి, చిన్న లక్ష్మమ్మ దేవి, పెద్ద లక్ష్మమ్మ దేవి అమ్మవార్లకు మాజీ వీఆర్వో కరణం కృష్ణమూర్తిరావు కుటుంబ సభ్యులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవార్లకు పట్టు చీరలు, ఒడిబియ్యం సమర్పించి ప్రత్యేక మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ పూజారి విశ్వబ్రాహ్మణ నరసింహాచారి ఆధ్వర్యంలో అమ్మవార్లకు జలాభిషేకం, వస్త్రాలంకరణ, కుంకుమార్చన నిర్వహించారు. అనంతరం ధూపదీప నైవేద్యాలు సమర్పించి అమ్మవార్లకు విశేష పూజలు నిర్వహించారు. పూజా కార్యక్రమం సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. గ్రామ దేవతలను దర్శించుకుని భక్తులు ప్రత్యేక పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం కరణం అరుణ, కృష్ణమూర్తిరావు, జానకి, వేణుగోపాల రావు, మణి రామ్మూర్తిరావు, మమత రఘునాథరావు తదితర కుటుంబ సభ్యులకు ఆలయ పూజారి నరసింహాచారి ఫలతాంబూలాలను అందజేశారు. ఈ సందర్భంగా కరణం కుటుంబ సభ్యులు మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులు గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. అనంతరం పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.



# ఖర్గేను అవమానించడం దేశంలోని దళిత, గిరిజనుల ఆత్మగౌరవాన్ని అవమానించడమే.

**వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య.**

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పట్ల బీజేపీ నాయకులు వ్యవహరించిన తీరును నిరసిస్తూ హనుమకొండ డీసీసీ ఆధ్వర్యంలో శుక్రవారం సత్యాగ్రహ నిరసన చేపట్టారు. డీసీసీ అధ్యక్షుడు ఇనగాల వెంకట్రామిరెడ్డి ఆధ్వర్యంలో అంబేద్కర్ జంక్షన్ వద్ద ప్రారంభమైన కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డా. కడియం కావ్య, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి, అక్కడి నుంచి పాదయాత్రగా పబ్లిక్ గార్డెన్‌లోని గాంధీ విగ్రహం వరకు నిరసన ర్యాలీలో వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య మాట్లాడుతూ ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను అవమానించడం ఒక వ్యక్తిని అవమానించడం కాదని, దేశంలోని దళితులు, గిరిజనుల ఆత్మగౌరవాన్ని అవమానించడమేనని అన్నారు. దళితుడైన ఖర్గేను కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడిగా అత్యున్నత స్థాయికి తీసుకెళ్లిందని, అలాంటి నాయకుడి పట్ల అవమానకరంగా వ్యవహరించడం అత్యంత బాధాకరమన్నారు. బీజేపీ ఈ ఘటనపై క్షమాపణ చెప్పే వరకు కాంగ్రెస్ పార్టీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్‌రామ్‌లకు జరిగిన అవమానాల పరంపర కొనసాగుతున్నట్లుగా కనిపిస్తోందన్నారు. స్వాతంత్ర్య దినోత్సవానికి ఒక రోజు ముందు ఇలాంటి ఘటనపై నిరసన చేపట్టాల్సి రావడం బాధాకరమని ఎంపీ అన్నారు. కులం, మతం పేరుతో ప్రజలను విభజించే రాజకీయాలను బీజేపీ అనుసరిస్తోందని అన్నారు. పార్లమెంట్‌లో ప్రజా సమస్యలను ప్రశ్నిస్తున్న సమయంలో కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరుపైనా ఎంపీ డా. కడియం కావ్య తీవ్రంగా విమర్శించారు. విద్యార్థులపై జరిగిన ఘటనలపై పార్లమెంట్‌లో ప్రశ్నించాల్సి ఉండగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా సభకు రాకుండానే సమావేశాలు ముగిసే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఎంపీలకు, ప్రజలకు పూర్తిస్థాయిలో సమాచారం లేకుండానే తమకు నచ్చిన బిల్లులను కేంద్ర ప్రభుత్వం ఆ వె ా ది ం చ ు క ు ం టో ం ద ని విమర్శించారు. డిలిమిటేషన్ వంటి కీలక అంశాలపై కూడా విస్తృత చర్చ, ప్రజాభిప్రాయం అవసరమని, అయితే బీజేపీ ప్రభుత్వం ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని అన్నారు. విద్యార్థులు నిరసన తెలిపిన అనంతరం వారిని ఒక్కొక్కరినీ అరెస్టు చేసి ఇబ్బందులకు గురిచేయడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధమని పేర్కొన్నారు. భారతదేశం ఎప్పటికీ లౌకిక దేశంగానే కొనసాగాలని, ప్రతి పౌరుడు డా. బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం కల్పించిన హక్కులతో గౌరవంగా జీవించాలంటే కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావాల్సిన అవసరం ఉందని డా. కడియం కావ్య అన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో రాజ్యాంగ పరిరక్షణ, సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సైనికుల్లా పనిచేసి పార్టీని బలోపేతం చేయాలని, రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రజాస్వామ్య విలువలను కాపాడేందుకు ప్రజలంతా ఏకతాటిపైకి రావాలని కోరారు. కార్యక్రమంలో టీపీసీసీ, డీసీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.






# 43వ డివిజన్లో హర్ ఘర్ తిరంగా జెండా కార్యక్రమం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భారత ప్రధాని పిలుపుమేరకు హర్ ఘర్ తిరంగా జెండా కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం 43 డివిజన్ సాయి నగర్ కాలనీలో రంగసాయిపేట కాలనీలా గౌరవ అధ్యక్షులు రామాంజ జగదీశ్వర్ స్వామి, కాలనీల అధ్యక్షుడు కర్నే రవీందర్ జగదీశ్వర్ ఇంటి పైన జాతీయ జెండా ఎగురవేయడం జరిగినది ప్రతి ఒక్కరు ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరేయాలని కాలనీల అధ్యక్షులు కాలనీ వాసులను కోరారు.



# చేపల వ్యాధుల నివారణపై రైతులకు అవగాహన

**ముదిగొండ, నీలగిరి వార్త, ఆగస్టు 14:**

చిరుమర్రి రైతు వేదికలో మత్స్య సహకార సంఘ సభ్యులకు మంచి నీటి చేపల వ్యాధులు, వాటి నివారణ, చెరువుల యాజమాన్య పద్ధతులు, రసాయనాల వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. భువనేశ్వర్‌కు చెందిన ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ పి. స్వాయిన్ చేపల్లో వచ్చే వ్యాధులను గుర్తించే విధానం, వ్యాధుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చెరువులో నీటి నాణ్యతను కాపాడే పద్ధతులను వివరించారు.రసాయనాల అధిక వినియోగంతో నేల, నీరు కలుషితమై వాతావరణంపై ప్రభావం పడే అవకాశం ఉందని సైంటిస్ట్ డాక్టర్ సత్యనారాయణ సాహు తెలిపారు. రసాయనాల వినియోగాన్ని తగ్గించి గేదె పేడ, సున్నం వంటి సహజ పద్ధతులను ఉపయోగించాలని సూచించారు. విజయవాడ ప్రాంతీయ పరిశోధనా సంస్థ సీనియర్ సైంటిస్ట్ డాక్టర్ రమేష్ రాథోడ్ చేపల చెరువుల తయారీ, చేప పిల్లల పెంపకంలో పాటించాల్సిన పద్ధతులను వివరించి, రైతుల సందేహాలకు సమాధానాలు ఇచ్చారు.చిరుమర్రి ఏఈఓ మౌనిక మాట్లాడుతూ శాస్త్రవేత్తలు అందిస్తున్న సాంకేతిక సేవలను రైతులు సద్వినియోగం చేసుకుని, ప్రభుత్వ సహకారంతో చేపల పెంపకం ద్వారా జీవనోపాధిని మెరుగుపర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సైంటిస్ట్ డాక్టర్ సనిత ససేంద్రిన్, సిబ్బంది, మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# వృద్ధాప్య పెన్షన్ దరఖాస్తుకు అవకాశం కల్పించాలి.

**ముదిగొండ, నీలగిరి వార్త, ఆగస్టు 14:**

కొత్త పెన్షన్ల మంజూరుకు ప్రభుత్వం చేపడుతున్న దరఖాస్తుల ప్రక్రియలో వృద్ధాప్య పెన్షన్‌కు కూడా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ముదిగొండ మండల కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భారీ ప్రదర్శన, ధర్నా నిర్వహించారు. ముదిగొండ బస్టాండ్ సెంటర్ నుంచి ఎంపీడీవో కార్యాలయం వరకు నాయకులు, కార్యకర్తలు ప్రదర్శన చేపట్టి, కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు.ఈ సందర్భంగా వృద్ధాప్య పెన్షన్‌తో పాటు అన్ని రకాల పెన్షన్లను ఎన్నికల హామీ మేరకు రెట్టింపు చేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వృద్ధులకు పెన్షన్ దరఖాస్తు చేసుకునే అవకాశం వెంటనే కల్పించాలని కోరారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయం తరఫున జూనియర్ అసిస్టెంట్ సుహనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ రవికుమార్ ఒంటరి మహిళ పెన్షన్ దరఖాస్తుకు సంబంధించిన విధివిధానాలను వివరించారు.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ సామినేని హరిప్రసాద్, మాజీ రైతు సమన్వయ సమితి కోఆర్డినేటర్ పోట్ల వెంకటప్రసాద్, మాజీ మండల అధ్యక్షుడు వాచేపల్లి లక్ష్మారెడ్డి, మాజీ కార్యదర్శి గడ్డం వెంకట్ గౌడ్, సీనియర్ నాయకులు బంక మల్లయ్య, బత్తుల వెంకట్రావు తదితరులతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతులకు నాణ్యమైన ఉత్పాదకాలు అందుబాటులోకి

## ముదిగొండలో చైతన్య ఆగ్రో ఏజెన్సీస్ ప్రారంభం

**ముదిగొండ, నీలగిరి వార్త, ఆగస్టు 14.**

రైతులకు నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు ఆధునిక సాగు పద్ధతులపై అవగాహన కల్పించేందుకు ముదిగొండలో చైతన్య ఆగ్రో ఏజెన్సీస్‌ను ప్రారంభించారు. పునకొల్లు నీరజ ఆధ్వర్యంలో ఏజెన్సీస్ ప్రారంభోత్సవం నిర్వహించడంతో పాటు ఎరువుల వినియోగంపై రైతు సదస్సు ఏర్పాటు చేశారు. మండలంలోని వివిధ గ్రామాల నుంచి సుమారు 100 మంది రైతులు సదస్సుకు హాజరయ్యారు.సదస్సులో పంటలకు అవసరమైన ఎరువులను సరైన మోతాదులో వినియోగించడం, నాణ్యమైన వ్యవసాయ ఉత్పాదకాలను ఎంపిక చేసుకోవడం, నేల సారాన్ని కాపాడుకోవడం, పంటల దిగుబడిని పెంచుకోవడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. ఆధునిక సాగు పద్ధతులను పాటించడం ద్వారా సాగు ఖర్చులను తగ్గించుకుని మెరుగైన దిగుబడులు సాధించవచ్చని నిర్వాహకులు తెలిపారు.చైతన్య ఆగ్రో ఏజెన్సీస్ ద్వారా రైతులకు అవసరమైన ఎరువులు, ఇతర వ్యవసాయ ఉత్పాదకాలు అందుబాటులో ఉంటాయని, పంటల సాగు, ఎరువుల వినియోగం, పంటల సంరక్షణపై అవసరమైన సూచనలు అందిస్తామని నిర్వాహకులు తెలిపారు. రైతులకు నాణ్యమైన ఉత్పత్తులతో పాటు సరైన సాంకేతిక సూచనలు అందించడం తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.కార్యక్రమంలో రోహిణి ఆగ్రో ఏజెన్సీస్ రాంబ్రహ్మం, శ్రీ వెంకటేశ్వర కమర్షియల్ డిస్ట్రిబ్యూటర్స్ ఆర్. మనోహర్, ఉషశ్రీ నాగేశ్వరరావు, అగ్రి అసోసియేషన్ కృష్ణతులసి చౌదరి, డీలర్లు, అగ్రి ఎంప్లాయీస్, షాప్ యాజమాన్యం, వ్యవసాయ రంగ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ఖమ్మం జిల్లాను పర్యాటకంగా తీర్చిదిద్దాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలి**

**పర్యాటక అభివృద్ధి పురోగతి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 14:**

జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులు, చెరువులు, సరస్సులను పర్యావరణ పరిరక్షణకు అనుగుణంగా పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసి, జిల్లాను రాష్ట్రంలోనే ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దేందుకు సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం బోనకల్, మధిర మండలాల్లో జిల్లా కలెక్టర్ పర్యటించి వివిధ పర్యాటక అభివృద్ధి ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బోనకల్ మండలంలోని కలకోట పెద్దచెరువు వద్ద పర్యాటక అభివృద్ధికి మంజూరైన పనులు, చేపట్టాల్సిన అభివృద్ధి ప్రతిపాదనలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం మధిర మండలంలోని మడుపల్లి, మధిర ట్యాంక్ బండ్ ప్రాంతాలను జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సందర్శించి, అక్కడ జరుగుతున్న పర్యాటక అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. కిచెన్, డైనింగ్ హాల్, టాయిలెట్ బ్లాక్ తదితర నిర్మాణ పనులను పరిశీలించి, నిర్మాణంలో ఉపయోగిస్తున్న సామగ్రి నాణ్యతను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, నాణ్యతలో ఎలాంటి లోపాలు తలెత్తినా సహించేది లేదని స్పష్టం చేశారు. మధిర రివర్‌ఫ్రంట్ అభివృద్ధి పనులను ఉప ముఖ్యమంత్రి ఆకాంక్షలకు అనుగుణంగా సమగ్రంగా, ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు అవసరమైన అన్ని మౌళిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా అభివృద్ధి పనులను రూపొందించాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ జిల్లాలో చేపట్టే ప్రతి పర్యాటక అభివృద్ధి కార్యక్రమం సహజ వనరుల పరిరక్షణకు అనుగుణంగా ఉండాలని అన్నారు. పర్యాటక అభివృద్ధి పేరుతో నీటి వనరులు, పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. జిల్లాలో పర్యాటక రంగానికి విస్తృత అవకాశాలు ఉన్నాయని, వాటిని సమర్థవంతంగా వినియోగించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. మధిర ట్యాంక్ బండ్ పర్యాటక అభివృద్ధిలో భాగంగా +o1 తరహాలో రెండు కాటేజీలు, రిసెప్షన్, కిచెన్--రెస్టారెంట్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు చేపట్టిన పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. నిర్మాణ పనులను నిర్దేశిత ప్రమాణాల ప్రకారం నాణ్యతతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అన్నారు. ప్రర్యాటక ప్రాంతాల అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు



కల్పించడంతో పాటు స్థానిక ఆర్థిక వ్యవస్థకు మరింత ఊతమిచ్చేలా చర్యలు చేపట్టాలని సూచించారు. కలకోట పెద్దచెరువు బండ్ విస్తరణ, పర్యాటక అభివృద్ధి కోసం +o1 తరహాలో మూడు కాటేజీలు, రిసెప్షన్, కేఫెటీరియా, పార్కింగ్, విద్యుదీకరణ, టాయిలెట్ బ్లాక్ తదితర సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు సమగ్ర ప్రతిపాదనలు సిద్ధం చేసి త్వరితగతిన అందించాలని అధికారులను ఆదేశించారు. అభివృద్ధి పనులకు అవసరమైన భూమి అందుబాటులో లేని ప్రాంతాల్లో ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ పరిష్కారాలను అన్వేషించాలని కలెక్టర్ సూచించారు. అవసరమైతే పర్యాటక అభివృద్ధి కార్యక్రమాల కోసం భూసేకరణ చేపట్టేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని తెలిపారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి పర్యాటక అభివృద్ధి ప్రతిపాదనలను త్వరితగతిన ఖరారు చేసి అమలు దశకు తీసుకురావాలని ఆదేశించారు. పర్యాటక ప్రాంతాల్లో రహదారులు, పార్కింగ్, విద్యుత్, తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సూచించారు. జిల్లాలోని సహజసిద్ధమైన నీటి వనరులను పర్యావరణ పరిరక్షణతో పాటు పర్యాటక అభివృద్ధికి అనుసంధానం చేస్తూ, స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు పెరిగేలా, చిన్న వ్యాపారాలు అభివృద్ధి చెందేలా, స్థానిక ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా దీర్ఘకాలిక ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ వెంట జిల్లా టూరిజం అధికారి బి. సుమన్ చక్రవర్తి, మధిర తహసీల్దారు రాంబాబు, బోనకల్ తహసీల్దారు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్ శాఖల అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సమూహ రాష్ట్ర మహాసభ-పోస్టర్ విడుదల చేసిన జీవన్, భాస్కర్

**16న ఖమ్మంలో సెక్యులర్ రైటర్స్ ఫోరం 2వ మహాసభలు**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి ఆగస్టు 14 :**

సెక్యులర్ రైటర్స్ ఫోరం సమూహ రెండవ రాష్ట్ర మహాసభ ఈనెల 16న స్థానిక వేదిక ఫంక్షన్ హాల్లో జరగనుందని సెక్యులర్ రైటర్స్ ఫోరం బాధ్యులు తెలియజేశారు. శుక్రవారం రాష్ట్ర మహాసభకు సంబంధిచిన పోస్టర్ను ప్రముఖ కవి జీవన్ కరపత్రాన్ని, స్పర్శ అధ్యయన వేదిక బాధ్యులు స్పర్శ భాస్కర్ ఆవిష్కరించారు. ప్రజాస్వామ్య సాంస్కృతిక సంభాషణ -బహుళ సాంస్కృతిక అస్థిత్వం న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సౌభ్రాతృత్వం వంటి రాజ్యాంగ మౌలిక ప్రజాస్వామ్య సూత్రాలను కాపాడాలనే లక్ష్యంతో ఈ మహాసభలను నిర్వహిస్తున్నట్లు జీవన్, భాస్కర్ లు తెలిపారు. వేదిక ఫంక్షన్ హాల్లో 16న ఉదయం 10 గంటలకు మహాసభలు ప్రారంభమవుతాయని ప్రజాస్వామ్యం సాంస్కృతిక సంభాషణ అనే అంశంపై జరిగే సదస్సులో ప్రముఖ కవి, విశ్లేషకులు ప్రసేన్ ప్రారంభోపన్యాసం చేస్తారని ప్రజాస్వామ్యం పౌరసత్వ సమస్య, సవాళ్లు అనే అంశంపై =జహాఅరా, సాహిత్యంలో బహుళ అస్థిత్వాలు అనే అంశంపై జీలుకర శ్రీనివాస్ ప్రసంగిస్తారని వారు తెలిపారు. వర్తమాన సామాజిక సందర్భం సమూహ ఆచరణ అనే అంశంపై ఆర్. సీతారాం ప్రసంగిస్తారని వారు తెలిపారు. మెట్టు రవీందర్, పసునూరి రవీందర్, సుంకిరెడ్డి నారాయణరెడ్డి వివిధ సందర్భానుసారంగా అధ్యక్షులుగా వ్యవహరిస్తారని జీవన్, భాస్కర్ లు -తెలిపారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, న్యాయం, స్వేచ్ఛ తదితర విలువలతో కూడిన భారతదేశాన్ని



కలగంటూ రచన, ఆచరణగా జరిగే ఈ మహాసభలను జయప్రదం చేయాలని వారు కోరారు. పోస్టర్, కరపత్ర విడుదల కార్యక్రమంలో కవి సీతారాం, ప్రసేన్, -రమేష్కుమార్, ఫణి, మాధవి, కన్నోజు, సుభాషిణి, చిత్రా రవి తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజావాణి నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్**

**ఆగస్టు 17 నుంచి మండల ప్రజావాణి**

**ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు**

**ఖమ్మం, నీలగిరి వార్త ప్రతినిధి, ఆగస్టు14:**

మండల స్థాయిలో ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే లక్ష్యంతో ఆగస్టు 17వ తేదీ (సోమవారం) నుంచి ప్రతి సోమవారం జిల్లా కేంద్రంలో నిర్వహించుచున్న ప్రజావాణి కార్యక్రమాన్ని మండల కేంద్రాల్లోను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో అధికారులతో మండల ప్రజావాణి నిర్వహణపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు మండల ప్రజావాణి కార్యక్రమాన్ని సంబంధిత ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహించాలన్నారు. మండల ప్రజావాణి నిర్వహణకు అవసరమైన డేటా ఎంట్రీ ఆపరేటర్లకు శిక్షణను ఆగస్టు 16వ తేదీలోగా పూర్తి చేయాలని ఆదేశించారు. డేటా ఎంట్రీ ఆపరేటర్లకు లాగిన్ ఐడీలు, యూజర్ గైడ్స్ అందజేయాలని సూచించారు. ప్రజావాణి నిర్వహించే ప్రదేశంలో ప్రజలకు, అధికారులకు అనుకూలంగా సీటింగ్ ఏర్పాట్లు చేయడంతో పాటు కంప్యూటర్, ప్రింటర్, స్కానర్ తదితర పరికరాలను సిద్ధంగా ఉంచాలని అన్నారు. మండల ప్రజావాణి ప్రారంభం, నిర్వహణపై విస్తృతంగా ప్రచారం చేపట్టాలని, మండల స్థాయి అధికారులందరూ తప్పనిసరిగా హాజరయ్యేలా ముందస్తుగా సమాచారం పంపాలని ఆదేశించారు. ఈ సమీక్షలో జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, ఇరిగేషన్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్, డీఎంహెచ్ఓ డాక్టర్ రామారావు, డీసీఓ గంగాధర్, డీఎస్ఓ చందన్ కుమార్, విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, ఆర్డబ్ల్యూఎస్ ఇఇ వాణిశ్రీ, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# భారతీయ జనతా పార్టీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం సమావేశం.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రామచంధర్ రావు మరియు చంద్రశేఖర్ జి ఆదేశాల మేరకు రాష్ట్ర పార్టీ కార్యాలయంలో రాష్ట్ర సాంస్కృతిక శాఖ అధ్యక్షులు నాగపురి రాజమౌళి ఆధ్వర్యంలో 33 జిల్లాల జోనల్ అధ్యక్షుల ఆధ్వర్యంలో సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం సెప్టెంబర్ లో సాంస్కతిక విభాగం ఆధ్వర్యంలో వరంగల్ బహిరంగ సభ కార్యక్రమాన్ని నిర్వహించబోతున్న సందర్భంగా 33 జిల్లాలలో మండలంలో కళాకారుల కమిటీ వేయాలని ఆటపాటల ద్వారా భారతీయ జనతా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీఅమితాషా చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను ప్రతి జిల్లాకు మండలాలకు పల్లెలోనే గ్రామాలకు కూడా తెలియజేసే విధంగా కార్యాచరణ చేపట్టాలని నిర్ణయిచడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి గౌతమ్ రావు పాల్గొన్నారు.తనను ఉమ్మడి వరంగల్ నల్గొండ ఖమ్మం జిల్లాల జోనల్ అధ్యక్షులు కొల్లూరు యోవనంద్ శాలువాతో సత్కరించడం జరిగింది.



# సమర్ధవంతంగా అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని నిర్వహించండి.

బల్దియా కమిషనర్ టి. వెంకన్న.

ఏ బి సి కేంద్రాన్ని క్షేత్ర స్థాయి లో పరిశీలించిన కమిషనర్.

రెండు సర్కిళ్ల కు వేరు గా ఏ బి సి లు గా విభజించండి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సమర్ధవంతంగా అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రాన్ని నిర్వహించాలని బల్దియా కమిషనర్ టి వెంకన్న అధికారులను ఆదేశించారు. శుక్రవారం నగర పరిధి హాసన్ పర్తి ప్రాంతం లో బల్దియా నిర్వహిస్తున్న జంతు జనన నియంత్రణ కేంద్రాన్ని (అనిమల్ బర్త్ కంట్రోల్-ఇూదీజ) తో పాటు పలివెల్పుల ప్రాంతం లో గల లార్డ్ వృద్ధాశ్రమాన్ని కమిషనర్ క్షేత్ర స్థాయిలో సందర్శించి నిర్వహణ తీరును అధికారులను అడిగి తెలుసుకొని పక్కా గా చేపట్టడానికి తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా ఏ బి సి కేంద్రాన్ని సందర్శించిన క్రమం లో కమిషనర్ కుక్క లకు చేస్తున్న స్టెరిలైజేషన్ ప్రక్రియను అధికారులను అడిగి తెలుసుకొని మాట్లాడుతూ, జంతువుల కోసం ప్రస్తుతం రెండు షెడ్ లు అందుబాటులో ఉన్నందున కాశీబుగ్గ, కాజీపేట సర్కిళ్ల కు వేరుగా కేటాయింపులు చేసి శస్త్ర చికిత్సలు నిర్వహించాలని, నిర్వహణ ను రెండు ఏజెన్సీ లకు ఇవ్వాలని, అనిమల్ బర్త్ కంట్రోల్ రూల్స్- 2022 నిబంధనల ప్రకారం స్టెరిలైజేషన్ జరగాలని అందులో సూచించిన నిబంధనల ప్రకారం ఏ బి సి కేంద్రం నిర్వహణ కొనసాగాలని, ఏ బి సి కేంద్రం యొక్క నిర్మాణం,మెటీరియల్ ఏర్పాటు, సి సి కెమెరా ల ఏర్పాటు, జంతువులకు వేరు వేరు గా కేజ్ (బోన్లు) ఏర్పాటు ఉండేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు చేపట్టాలని, రెబిస్ వ్యాధి సోకిన కుక్కలను ప్రత్యేకం గా ఉంచడానికి ఐసోలేషన్ వసతులు కల్పించి ప్రత్యేక కేజ్ లు ఏర్పాటు చేయాలని, జంతు జనన నియంత్రణ కేంద్రం (ఏ బి సి)ఆవరణ లో పచ్చదనాన్ని ఏర్పాటు చేయడానికి వన మహోత్సవం లో భాగం గా పెద్ద ఎత్తున మొక్కలు నాటి సుందరం



గా తీర్చిదిద్ది రాష్ట్రం లోనే ఆదర్శవంతమైన అనిమల్ బర్త్ కంట్రోల్ కేంద్రం గా తీర్చిదిద్దాలని కమిషనర్ ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పలివెల్పుల లో గల లార్డ్ వృద్ధాశ్రమం ను కమిషనర్ ఆకస్మికం గా సందర్శించి సేవలు అందుతున్న తీరును వృద్ధులను అడిగి తెలుసుకొని, యాజమాన్యం నిర్వహిస్తున్న రిజిస్టర్ ను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య ఆరోగ్యధికారి డా.రాజారెడ్డి సూపరింటెండెంట్ రాజ్ కుమార్ ఇంచార్జి సి హెచ్ ఓ లక్ష్మారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ లు రవి కుమార్ మాధవి లత డిప్యూటీ ఇంజనీర్ లు రాజ్ కుమార్ సంతోష్ కుమార్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకులంలో ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు.

## అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు.

వరంగల్ జిల్లా నర్సంపేట లో గలా మైనారిటీ బాలికల గురుకుల విద్యాసంస్థలో శుక్రవారం ఘనంగా ఫ్రెషర్స్ డే వేడుకలు నిర్వహించారు.గురుకుల ప్రిన్సిపాల్ బీ. శ్రీపాల ఆధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని న కళాశాల కో ఆర్డినేటర్లు బీ. కల్పనాదేవి చౌహాన్, ఎం. స్వప్న, ఉపాధ్యాయులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. నూతన విద్యార్థులకు సీనియర్ విద్యార్థులు ఆత్మీయ స్వాగతం పలికారు. విద్యార్థులు ప్రార్థనా గీతాలు, స్వాగత గీతాలు, దేశభక్తి గీతాలు, నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా కాలేజీ ప్రిన్సిపల్ శ్రీపాల మాట్లాడుతూ గురుకులంలో అడుగుపెట్టిన ప్రతి విద్యార్థి తన జీవితంలో ఒక కొత్త అధ్యాయాన్ని ప్రారంభించినట్లే. ఇక్కడ లభించే విద్య, క్రమశిక్షణ, విలువలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలన్నారు.కళాశాల కోఆర్డినేటర్ బీ కల్పనాదేవి చౌహాన్ మాట్లాడుతూ.. విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా జ్ఞానం, నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసంపై దృష్టి పెట్టాలి" అని సూచించారు."మైనారిటీ గురుకులాలు విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, ఆహ్లాదకరమైన వాతావరణాన్ని అందిస్తున్నాయన్నారు. నూతన విద్యార్థులు ఎలాంటి భయాలు, సంకోచాలు లేకుండా ఉపాధ్యాయులతో, తోటి విద్యార్థులతో కలిసిమెలిసి ఉండాలన్నారు . తమకు ఎదురయ్యే సమస్యలను ఉపాధ్యాయుల దృష్టికి తీసుకురావాలన్నారు. "ప్రతి విద్యార్థిలో ఒక ప్రత్యేకమైన ప్రతిభ ఉంటుంది. దానిని గుర్తించి నిరంతరం కష్టపడితే జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవచ్చని అన్నారు . గురుకులంలో లభిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రులకు, గురువులకు, విద్యాసంస్థకు మంచి పేరు తీసుకురావాలి అని విద్యార్థులకు పిలుపునిచ్చారు. కోఆర్డినేటర్ స్వప్న మాట్లాడుతూ చదువుతో పాటు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించడంతో పాటు, కొత్త వాతావరణంలో స్నేహపూర్వకంగా మెలిగేలా చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.సీనియర్ విద్యార్థులు కొత్తగా చేరిన విద్యార్థులకు గురుకులంలోని విద్యా విధానం, నిబంధనలు, రోజువారీ కార్యక్రమాలు, క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# చాత్తాద శ్రీవైష్ణవ సంగం ఆధ్వర్యంలో. ఘనంగా ఆండాళ్ తిరునక్షత్ర వేడుకలు.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

గోవిందరాజుల గుట్ట, శుక్రవారం సాయంత్రం స్థానిక వరంగల్ బస్టాండ్ శ్రీ గోవింద రాజుల గుట్ట ఉత్సవమూర్థులు ఆండాల్ అమ్మవారి ఆలయంలో చాత్తాద శ్రీవైష్ణవ సంగం వరంగల్ జిల్లా అధ్యక్షులు తిరుణగరి.చందర్ వారి కార్యవర్గం ఆధ్వర్యంలో శ్రీ ఆండాల్ తిరునక్ష మహోత్సవాలు ఆ సంగం మహిళలు సభ్యులు ఘనంగా విష్ణ పారాయణం చేషారు, అనంతరం తిరునక్షత్రం సందర్బంగా అమ్మవారి నక్షత్ర తనియ అందరిచే అనిపించారు సంప్రదాయ కార్యదర్శి కోశాధికారి విష్ణ పారాయణం పఠనం చేసి అందరిచే అనిపించారు, మానవాలికి గోదా తిరుప్పావై గ్రందాన్ని అందించిన ఆల్వార్ స్థానాన్ని అలంకరించిన ఆండాల్ తల్లి శ్రీకృష్ణ పరమాత్మ విశ్వమంతా వ్యాపంచాడని, వారిని. కోలువాలని రూపావతి వివరించారు, అధ్యక్షులు తిరుణగరి చందర్ మాట్లాడుతూ ముందుగా దీప ఆరాధన చేసి ఉత్సవ వేడుకలు ప్రారంభించారు, ఆనంతరం మాట్లాడుతూ గుట్ట ప్రాంగణములో కార్యవర్గ సమావేశం ఆత్మీయ సమ్మేళనం పలు అంశాలు ఎజెండా చర్చ తీర్మాణలు చేసి ఒక ఆత్మీయ సమ్మేళనం సెప్టెంబర్ మాసంలో చేయాలనీ తీర్మాణం చేశారు, అనంతరం తీర్థ ఘోష్టి తో కార్యక్రమం సుసశీపన మైనది, జిల్లా వరంగల్ డివిజన్, వర్ధన్న పేట డివిజన్, నర్సంపేట కార్యవర్గ సభ్యులు పాల్గొని ఇటీవల మన సీనియర్ కార్యకర్త దాస్యం. రంగనాధస్వామికి జ్యూడిషియల్ విభాగంలో స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ పదవి వచ్చినందులకి ఘనంగా సన్మానం జరిగింది కార్యక్రమం లో అధ్యక్షులు. తిరుణగరి.చందర్ కార్యవర్గం, వరంగల్ జిల్లా చాత్తాద శ్రీవైష్ణవ సంగం శుక్రవారం రోజున సాయంత్రం 4 గంటలకి మన గోవిందరాజుల గుట్ట ప్రాంగణములో కార్యవర్గ సమావేశం ఆత్మీయ సమ్మేళనం పలు అంశాలు సెఎజెండా చర్చ తీర్మాణలు నిర్ణయం చేసి సెప్టెంబర్ మాసంలో ఒక మెగా ఆత్మీయ సమ్మేళనం చేయాలని చెప్పారు, ఇట్టి కార్యక్రమం లో బంధువులు అధ్యక్షుల వారి సమక్షంలో ఇటీవల మన సీనియర్ కార్యకర్త దాస్యం. రంగనాధ స్వామి జ్యూడిషల్ విభాగంలో స్పెషల్ సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గా చేరినందుకు ఘనంగా సంగం ఆధ్వర్యంలో సన్మానం చేశారు, అనంతరం తీర్థ ఘోష్టి తో పరిపూర్ణ మైనది కార్యక్రమం లో వరయోగుల. వేణుమాధవ్,వెంకటేశ్వర్లు, జగన్నాదం వేణు,పుల్లఖండం సత్యం నారాయణ స్వామి,, కోశాధికారి. దాస్యం. నారాయణ స్వామి జగన్నాదం శ్రీమాల, శ్రీరామ్. వెంకట రమణ కవిత, బుహ్యావరం శ్రీనివాస్, శోభారాని, సరోజన, రూపావతి తదితరులు పాల్గొన్నారు.

# మంతిని శంకర్‌కు సత్కారం.



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల తెలుగు విభాగం ఒప్పంద అధ్యాపకులు డాక్టర్ మంతిని శంకర్‌కు సురవరం ప్రతాపరెడ్డి తెలుగు విశ్వవిద్యాలయం నవల విభాగంలో పురస్కారం ప్రకటించిన సందర్భంగా శుక్రవారం ఫ్యాకల్టీ క్లబ్ ఆధ్వర్యంలో అధ్యాపకులు సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల వైస్ ప్రిన్సిపల్ రెహమాన్ ముఖ్యఅతిథిగా హాజరై డాక్టర్ శంకర్‌ను అభినందించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, సామాజిక శాస్త్ర విభాగాల అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రావణమాస మొదటి శుక్రవారం సందర్భంగా.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకునేందుకు పోటెత్తిన జనం .

అమ్మవారిని దర్శించుకున్న తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ అకౌంట్స్ అడిషనల్ డైరెక్టర్ పద్మజ.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.





వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో శ్రావణ మాసం మొదటి శుక్రవారం సందర్భంగా భక్తులు అమ్మవారిని దర్శించుకోవడానికి దేవాలయానికి పోటెత్తారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ఓడిబియ్యం పోసి అమ్మవారికి చీరలు సమర్పించారు. భక్తులు ఉదయం నుండి అమ్మవారి దర్శనమునకు బారులు తీరారు. భక్తుల సౌకర్యార్థం ప్రత్యేక క్యూలైన్లు, మంచినీరు ప్రసాద వితరణ ఏర్పాట్లు ఈ.ఓ రామల సునీత ఏర్పాటు చేశారు. శుక్రవారం అమ్మవారిని దర్శించుకున్న ప్రముఖులలో తెలంగాణా రాష్ట్ర డైరెక్టర్ ఆఫ్ ట్రెజరీ ఎకౌంట్స్ అడిషనల్ డైరెక్టర్ పద్మజ తదితరులున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.



# కాకతీయ మ్యూజికల్ గార్డెన్ (నేటి) ఆగస్టు 15 నుంచి ప్రజలకు అందుబాటులోకి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కాకతీయ మ్యూజికల్ గార్డెన్‌ను నేటి ఆగస్టు 15 నుంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్, కుడా వైస్ చైర్‌పర్సన్ చాహత్ బాజ్‌పాయ్ తెలిపారు.ప్రతిరోజూ ఉదయం 6 గంటల నుంచి 9 గంటల వరకు వాకర్లకు మ్యూజికల్ గార్డెన్ అందుబాటులో ఉంటుందని, ఉదయం 10 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు సాధారణ సందర్శకులు గార్డెన్‌ను సందర్శించవచ్చని తెలిపారు.మ్యూజికల్ గార్డెన్ నిర్వహణ, సౌకర్యాల పరిరక్షణ కోసం సందర్శకుల నుంచి కనీస టికెట్ రుసుము వసూలు చేయనున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.అదేవిధంగా ప్రతిరోజూ సాయంత్రం 7.30 గంటలకు మల్టీమీడియా షో, (మ్యూజికల్ షో) నిర్వహించనున్నట్లు తెలిపారు. సందర్శకులకు ఆహ్లాదకరమైన వాతావరణంతో పాటు వినోదాన్ని అందించేలా గార్డెన్‌ను అందుబాటులోకి తీసుకువస్తున్నట్లు పేర్కొన్నారు.ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని కుటుంబ సభ్యులతో కలిసి కాకతీయ మ్యూజికల్ గార్డెన్‌ను సందర్శించాలని కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ కోరారు.



# జనగామ భరోసా కేంద్రాన్ని సందర్శించిన.

# వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్.





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపీఎస్ శుక్రవారం జనగామలోని భరోసా కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించి, కేంద్రంలో అందిస్తున్న సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా భరోసా కేంద్రంలో బాధితులకు అందిస్తున్న కౌన్సెలింగ్, న్యాయ సహాయం, వైద్య సేవలు, మానసిక పరామర్శ, పునరావాస చర్యలు తదితర అంశాలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. కేంద్రానికి వచ్చే ప్రతి బాధితుడిని సానుభూతితో, గౌరవప్రదంగా స్వాగతించి, వారి సమస్యలను పూర్తిగా తెలుసుకుని, సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళలు, చిన్నారులు, ఇతర బాధితులకు ఒకే వేదికపై అన్ని సేవలు అందించే భరోసా కేంద్రం ప్రజలకు మరింత చేరువ కావాలని, ప్రతి కేసును నాణ్యతతో, వేగవంతంగా పరిష్కరించేలా సమన్వయంతో పనిచేయాలని కమిషనర్ సూచించారు. బాధితుల గోప్యతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, వారికి అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు అందేలా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్శనలో వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్, భరోసా కేంద్రం ఇన్‌స్పెక్టర్ సువర్ణ, ఏసీపీలు భీం శర్మ, నర్సయ్య, ఇన్‌స్పెక్టర్లు సత్యనారాయణ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, భరోసా కేంద్రం కోఆర్డినేటర్ సుధా, లీగల్ అడ్వైజర్ దయామణి, సపోర్ట్ పర్సన్స్ స్వాతి, అపర్ణతో పాటు ఇతర సిబ్బంది సునీత, హరిత పాల్గొన్నారు.

# ప్రజావాణి సమర్ధవంతంగా నిర్వహించేందుకు కంప్యూటర్ అప్రటర్లకు శిక్షణ.

నీలగిరి వార్త.:

ప్రజల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'ప్రజావాణి' కార్యక్రమాన్ని సోమవారం నుండి మండల స్థాయిలో మరింత సమర్థవంతంగా నిర్వహించడానికి కంప్యూటర్ ఆపరేటర్లకు శిక్షణా తరగతులు నిర్వహించినట్లు ఈడీఎం శ్రీకాంత్ తెలిపారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన ఈ శిక్షణా కార్యక్రమంలో ఇ.డి.ఎం శ్రీకాంత్ మరియు సెక్షన్ అసిస్టెంట్ సురేష్ ఆపరేటర్లకు ప్రజావాణి పోర్టల్ వినియోగం, అర్జీల ఆన్‌లైన్ నమోదు విధానంపై సమగ్ర అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఈడిఎమ్ శ్రీకాంత్ మాట్లాడుతూ మండల స్థాయికి వచ్చే ప్రజల వినతులను ఏవిధంగా ఆన్‌లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలి, వాటిని సంబంధిత అధికారులకు డిజిటల్‌గా ఎలా రీ-రూట్ చేయాలి అనే అంశాలను ప్రాక్టికల్‌గా వివరించారు. అర్జీదారులు ఇచ్చిన వివరాలు తప్పులు లేకుండా పోర్టల్‌లో నమోదు చేయడం వల్ల సమస్యల త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. ప్రజావాణికి అత్యంత ప్రాధాన్యత ఉందని, ఆపరేటర్లు బాధ్యతాయుతంగా వ్యవహరించి అర్జీదారులకు టోకెన్ లేదా రసీదు నంబర్ వెంటనే అందజేయాలని సూచించారు. ఆన్‌లైన్ ప్రక్రియ ద్వారా బాధితులకు తమ అర్జీ యొక్క స్థితి తెలుసుకోవడం సులభతరం అవుతుందన్నారు. ?ఈ కార్యక్రమంలో మండల పరిధిలోని కంప్యూటర్ ఆపరేటర్లు, సిబ్బంది పాల్గొన్నారు.



# మువ్వన్నెలతో మురిసిన వరంగల్ నగరం.






యువత అడుగుల్లో దేశభక్తి

తిరంగా రెపరెపలతో దేశభక్తి వెల్లువ.

పోచమ్మ మైదానం నుండి వరంగల్ చౌరస్తా, రైల్వే స్టేషన్ వరకు ఘనంగా హర్ ఘర్ తిరంగా యాత్ర.

-ఉప్పొంగిన జాతీయ భావన...

దేశభక్తికి ప్రతీకగా నిలిచిన తిరంగా యాత్ర.

పాల్గొన్న బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్,

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరం మువ్వన్నెల జెండాలతో కళకళలాడింది. భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ఆధ్వర్యంలో నిర్వహించిన హర్ ఘర్ తిరంగా యాత్ర దేశభక్తి స్ఫూర్తిని చాటుతూ ఘనంగా జరిగింది. ఈ యాత్రలో సుమారు 1500 వందల మంది విద్యార్థులు, యువత, పార్టీ నాయకులు, కార్యకర్తలు, దేశభక్తులు ఉత్సాహంగా పాల్గొని జాతీయ జెండాలను చేతబూని ముందుకు సాగారు. ఈ కార్యక్రమానికి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి, వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్, మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, వన్నాల శ్రీరాములు గార్లు ముఖ్య అతిథిగా పాల్గొని యాత్రను ఉత్సాహపరిచారు. జాతీయ జెండాలతో సాగిన హర్ ఘర్ తిరంగా యాత్రతో వరంగల్ నగర ప్రధాన వీధులు మువ్వన్నెల శోభను సంతరించుకున్నాయి. చిన్నారుల నుంచి యువత వరకు ప్రతి ఒక్కరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని చాటుకున్నారు. జాతీయ పతాకాలను చేతబూని విద్యార్థులు, యువత క్రమశిక్షణతో యాత్రలో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారత్ మాతాకీ జై... వందేమాతరం" అంటూ పాల్గొన్న వారు చేసిన నినాదాలతో వరంగల్ నగరం మారుమోగింది. దేశభక్తి గీతాలు, జాతీయ నినాదాలతో యాత్ర సాగుతుండగా ప్రజలు సైతం ఆసక్తిగా వీక్షిస్తూ జాతీయ జెండాకు గౌరవం తెలిపారు. పలుచోట్ల ప్రజలు యాత్రకు స్వాగతం పలుకుతూ దేశభక్తి భావాలను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశ స్వాతంత్ర్యం కోసం ఎన్నో త్యాగాలు చేసిన స్వాతంత్ర్య సమరయోధులను ప్రతి భారతీయుడు స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశం కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహనీయుల త్యాగాల ఫలితంగానే మనం నేడు స్వేచ్ఛా వాతావరణంలో జీవిస్తున్నామని పేర్కొన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను కేవలం పండుగల సందర్భంగా మాత్రమే గుర్తు చేసుకోవడం కాకుండా, వారి ఆశయాలను నేటి తరం జీవితంలో ఆచరించాలని వారు పిలుపునిచ్చారు. ముఖ్యంగా యువత భారతదేశ చరిత్ర, స్వాతంత్ర్య పోరాటం, దేశం కోసం పోరాడిన మహనీయుల జీవిత చరిత్రను తెలుసుకోవాలని సూచించారు. తిరంగా కేవలం ఒక జాతీయ పతాకం కాదు. అది మన చరిత్రకు, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలకు, దేశ ఐక్యతకు, భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతీక" అని వారు అన్నారు. దేశ అభివృద్ధిలో యువత పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. నేటి యువత విద్య, విజ్ఞానం, సాంకేతికతతో పాటు దేశ సేవా భావాన్ని కూడా పెంపొందించుకోవాలని సూచించారు. దేశం కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించినప్పుడే అభివృద్ధి చెందిన, శక్తివంతమైన భారతదేశ నిర్మాణం సాధ్యమవుతుందని అన్నారు. ప్రతి ఇంటిపై తిరంగా ప్రతి హృదయంలో భారత్. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు 80వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని ప్రతి కుటుంబం ఘనంగా నిర్వహించాలని కోరారు. ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని సగర్వంగా ఎగురవేయాలని, జాతీయ జెండా పట్ల గౌరవాన్ని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమం కేవలం ఒక కార్యక్రమం మాత్రమే కాదని, దేశం పట్ల ప్రతి పౌరుడిలో ఉన్న ప్రేమ, బాధ్యత, గౌరవాన్ని చాటే గొప్ప జాతీయ ఉద్యమమని ఆయన పేర్కొన్నారు. "ప్రతి ఇంటిపై తిరంగా ఎగరాలి ప్రతి హృదయంలో భారత్ ఉండాలి. అదే నిజమైన స్వాతంత్ర్య వేడుక" అని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులను స్మరించుకుంటూ, వారి త్యాగాల స్ఫూర్తితో దేశ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. జాతీయ ఐక్యత, సమగ్రత, దేశభక్తి విలువలను భావితరాలకు అందించడంలో ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని తెలిపారు. యువతలో దేశ సేవా స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యం హర్ ఘర్ తిరంగా యాత్ర ప్రధాన ఉద్దేశం దేశభక్తి, జాతీయ ఐక్యత, సమగ్రతను ప్రజల్లో మరింత బలపరచడంతో పాటు యువతలో దేశ సేవా స్ఫూర్తిని పెంపొందించడమేనని తెలిపారు. దేశం అభివృద్ధి చెందాలంటే యువత ఆలోచనలు సానుకూలంగా ఉండాలని, ప్రతి యువకుడు తన ప్రతిభను దేశ ప్రగతికి వినియోగించాలని ఆయన కోరారు. కుల, మత, ప్రాంత, భాషా భేదాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ భారతీయులుగా ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. జాతీయ పతాకం మనందరినీ ఒక్కటిగా కలిపే శక్తికి ప్రతీక అని, తిరంగా రెపరెపలాడే ప్రతి చోట దేశభక్తి స్ఫూర్తి మరింత బలపడుతుందని ఆయన అన్నారు. హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని వరంగల్ జిల్లాలోని ప్రతి ఇంటికీ తీసుకెళ్లేందుకు బీజేపీ శ్రేణులు విస్తృతంగా ప్రజలను భాగస్వాములను చేయాలని వారు పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబం తమ ఇంటిపై జాతీయ జెండాను ఎగురవేసి దేశభక్తిని చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో హర్ ఘర్ తీరంగా జిల్లా కన్వీనర్ మాచర్ల దీన్ దయాళ్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి వన్నాల వెంకటరమణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జలగం రంజిత్, రత్నం సతీష్ షా, జిల్లా ప్రధాన కార్యదర్శిలు బాకం హరిశంకర్, బన్న ప్రభాకర్, రాష్ట్ర కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మల్లాడి తిరుపతిరెడ్డి మరియు జిల్లా నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

# ఆర్.జి.త్రీ, ఎ.పి.ఎ.ఏరియాల ఉత్తమ ఉద్యోగులు వీరే

నీలగిరి వార్త..

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల నుండి పలువురు ఉద్యోగులను ఉత్తమ ఉద్యోగులుగా ఎంపిక చేయడం జరిగిందని పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం ఒక ప్రకటన ద్వారా తెలియజేశారు. కొత్తగూడెంలోని ప్రకాశం స్టేడియం నందు నిర్వహించు సింగరేణి ప్రధాన వేడుకల్లో భాగంగా చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి ఐఏఎస్ చేతుల మీదుగా ప్రధానం చేయనున్న ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలకు రామగుండం-3 ఏరియా నుండి ఓ.సి.పి-1 ఉపరితల గనిలో డ్రిల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న ఆశిష్ కుమార్ సాను, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా నుండి ఎ.ఎల్.పి.గనిలో మల్టీ జాబ్ వర్కర్ గా పని చేస్తున్న జీదుల రాజ్ కుమార్, ఎంపికయ్యారు. అదేవిధంగా సెంటినరీ కాలనీలోని జి.యం. కార్యాలయ ప్రాంగణంలో నిర్వహించు ఏరియా స్థాయి వేడుకల్లో రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు గార్ల చేతుల మీదుగా ప్రధానం చేయనున్న ఉత్తమ ఉద్యోగుల పురస్కారాలకు ఓసిపి-1లో ఎలక్ట్రిషన్ గా పనిచేస్తున్న నరేడ్ల శ్రీనివాస రావు, జనరల్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న కొత్తూరి రమేష్, ఓసిపి-2 లో ఇ.పి ఫిట్టర్ గా పనిచేస్తున్న మద్దెర్ల నర్సింగం, డ్రిల్ ఆపరేటర్ గా పనిచేస్తున్న పొనగంటి సురేందర్, ఎ.ఎల్.పి. గనిలో ఎస్.డి.ఎల్ / ఎల్.హెచ్.డి ఆపరేటర్ గా పనిచేస్తున్న నెల్లి హరీష్, ఫిట్టర్ గా పనిచేస్తున్న జి.శంకర్, సి.హెచ్.పి. లో ఇంచార్జ్ ఫోర్ మెన్ ఎలక్ట్రికల్ గా పనిచేస్తున్న కె.శ్రీనివాస్ లు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా వారికి జి.యం.లతో పాటు పలువురు అధికారులు, ఉద్యోగులు అభినందనలు తెలియజేశారు.



(A Government Company)
RAMAGUNDAM -3 & ADRIYALA PROJECT AREA
Details of Best Workmen from RG-3 & APA to be honored on the eve of Independence Day 15.08.2026

Best Employee (Central Function)
Sri Ashish Kumar Sahu
EC No. 2918893
Drill Operator
OC-1, RG-3

Best Employee (Central Function)
Sri Jeedula Rajkumar
EC No. 1600308
MULTI JOB WORKER
ALP, APA

Best Employee
Sri Naredla Srinivasa Rao
EC No. 1407132
Electician
OC-1, RG-3

Best Employee
Sri Kothuri Ramesh
EC No. 1605269
General Assistant
OC-1, RG-3

Best Employee
Sri K Srinivas
EC No. 514384
Foreman I/C(Ele)
OC-1 CHP, RG-3

Best Employee
Sri Madderla Narsingam
EC No. 2908246
EP Fitter
OC-2, RG-3

Best Employee
Sri Ponaganti Surender
EC No. 2916312
Drill Operator
OC-2, RG-3

Best Employee
Sri Nelli Harish
EC No. 1603152
SDL/LHD OPERATOR
ALP, APA

Best Employee
Sri Gadidesi Shankar
EC No. 371485
Fitter
ALP, APA

# నగరపాలక సేవలు మరింత మెరుగు..

# త్వరలో వాట్సాప్ చాట్‌బాట్

నీలగిరి వార్త.)

కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో ప్రజలకు పౌర సేవలను మరింత వేగంగా, పారదర్శకంగా అందించేందుకు వాట్సాప్ చాట్‌బాట్ సేవలను త్వరలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులు, సాంకేతిక బృందంతో సమా వేశం నిర్వహించి చాట్‌బాట్ పనితీరుపై డెమోను పరిశీలించారు. వాట్సాప్‌లో 'హాయ్' అని మెసేజ్ చేయడం ద్వారా మంచి నీటి ట్యాంకర్ల బుకింగ్, సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ తదితర సేవలను పొందేలా, రుసుముల చెల్లింపులు కూడా ఆన్‌లైన్‌లో చేసేలా చర్యలు చేపడుతున్నట్లు కమిషనర్ తెలిపారు. చాట్‌బాట్ అందుబాటులోకి వస్తే ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం తగ్గి, సమయం ఆదా కావడంతో పాటు సేవల్లో పారదర్శకత పెరుగుతుందని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ ఆయాజ్, డీఈ దేవేందర్, అధికారులు, సాంకేతిక బృందం ఈ సమావేశంలో అదనపు కమీషనర్ ఆయాజ్, డీఈ దేవేంధర్, అధికారులు, సాంకేతిక బృందం ప్రతినిధులు పాల్గొన్నారు.

# అండర్‌బ్రిడ్జి వద్ద దుకాణాలు, పార్కింగ్‌కు అనుమతి లేదు

# తాండూర్ ఎస్ఐ ప్రసాద్‌రావు

నీలగిరి వార్త.

తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు పోలీసు శాఖ తరఫున ముఖ్య విజ్ఞప్తి చేస్తున్నట్లు సబ్‌ఇన్‌స్పెక్టర్ ప్రసాద్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. తాండూర్ ఐబీ అండర్‌బ్రిడ్జి కింది చౌరస్తాలో ప్రయా ణికుల యాలు ఏర్పాటు చేయరాదని స్పష్టం చేశారు. అదేవిధంగా ద్విచక్ర వాహనాలు, ఆటోలు, నాలుగు చక్రాల వాహనాలు సహా ఎలాంటి వాహనాలను అండర్‌బ్రిడ్జికుండా, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా ప్రయాణికుల సౌకర్యాన్ని దృష్టిలో ఉంచుకుని ఘించిన వాహనదారులపై జరిమానాలు విధిస్తారని హెచ్చరించారు ప్రజలందరూ పోలీస్ శాఖ సూచనలు, నిబంధనలు పాటిస్తూ ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు సహకరించాలని, శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా పోలీస్ శాఖకు సహకరించాలని ఎస్ఐ ప్రసాద్‌రావు విజ్ఞప్తి చేశారు.

# విధుల్లో చేరిన ప్రభుత్వ జనరల్ సర్జన్ డాక్టర్ నికీల్ తేజ

-మంత్రి శ్రీధర్ బాబు చొరవతో మంథని ఆసుపత్రికి మరో సర్జన్

నీలగిరి వార్త.



మంథని ఏరియా ఆసుపత్రిలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ద్వారా నూతన నియామకాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మరియు శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ప్రత్యేక చొరవతో శుక్రవారం జనరల్ సర్జన్ డాక్టర్ నికీల్ తేజ విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ టీవీ రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ మంథని పట్టణ పరిసర మండలల ప్రజలందరూ తరచుగా వచ్చే శస్త్రచికిత్స వ్యాధులు అపెండిసైటిస్,పిత్తాశయంలో రాళ్లు, పిత్తాశయం వాపు,ఇంగ్వైనల్ హెర్నియా / గజ్జల్లో హెర్నియా,బొడ్డు హెర్నియా, పొట్ట గోడ / ఇన్సిషనల్ హెర్నియా,పైల్స్ / మొలలు,ఫిషర్ / మలద్వారం చీలిక,ఫిస్టులా / భగందరం,మలద్వారం చుట్టూ చీము గడ్డ,పైలోనైడల్ సైనస్ హైడ్రోసీల్,రొమ్ములో గడ్డలు,రొమ్ములో చీము గడ్డ,లైపోమా / కొవ్వు గడ్డ,సెబేషియస్ సిస్ట్ / చర్మం కింద గడ్డ,శరీరంలో చీము గడ్డలు / అబ్సెస్,డయాబెటిక్ ఫుట్ పుండ్లు,పేగుల అడ్డంకి, పేగుకు రంధ్రం పడటం / పెరిటోనైటిస్ సంబంధించిన శాస్త్ర చికిత్సలను (లాప్రోస్కోపిక్ సర్జరీలను),మన మంథని ఏరియా ఆసుపత్రిలో ఒక్క రూపాయి ఖర్చు లేకుండా వైద్యం అందిస్తున్నామని తెలిపారు. ఏమైన సమస్యలు ఉన్నచో సూపరిండెంట్ నీ 9885808589 నెంబర్ లో సంప్రదించాలన్నారు.

# వ్యవస్థీకృత నేరాల నుండి విముక్తి ఎప్పుడో

**ఏఎస్పీ నుంచి డీజీపీ వరకు ఎదిగిన సివి ఆనంద్..**

**కోల్ మాఫియా నుంచి పొలిటికల్ మాఫియా వరకు ఎదిగిన సికాస శ్రీమంతులు..**

**కోల్ బెల్ట్ జర్నలిస్టులను హెచ్చరించిన ఉమేష్ షర్రఫ్ ఐపీఎస్..**

**నలుగురు పోలీస్ అధికారులు మాత్రమేనా.**

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

ఇటీవల రాష్ట్ర డీజీపీ సి.వి ఆనంద్ మీడియా ముఖంగా మాట్లాడుతూ రాష్ట్రంలో, దేశంలో నక్సలిజం నిర్మూలన జరిగిందని ప్రస్తుతం వ్యవస్థీకృత నేరాలే తమ ముందున్న అతిపెద్ద సవాల్ అన్నారు. దేశంలో వేళ్ల మీద లెక్కపెట్టే కొందరు మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్న అలాంటివారు తిరిగి ఉద్యమాన్ని నిర్మించే పరిస్థితి నేడు దేశంలో ఎక్కడ లేదని స్పష్టం చేశారు. పోలీస్ శాఖలో అత్యున్నత హోదాలో ఉన్న నలుగురు అధికారుల తీరు మారకపోతే చర్యలు తప్పవని పేర్కొంటూ ఓ అధికారి పై చర్యలు తీసుకున్నారు. రాష్ట్రంలో, దేశంలో మాదకద్రవ్యాలకు యువత బానిసలుగా మారుతున్నారని గంజాయి సరఫరా అమ్మకం వినియోగం ఆర్గనైజ్డ్ క్రైమ్స్ పై రాష్ట్రంలో తెలంగాణ పోలీస్ ఉక్కుపాదం మోపేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని డీజీపీ ఆనంద్ తెలిపారు. రాష్ట్రంలో ఎందరో డీజీపీలు బాధ్యతలు చేపడుతున్నారు పదవి విరమణ చేసి వెళ్ళిపోతున్నారు తప్ప రెండు దశాబ్దాలుగా సింగరేణి కోల్ బెల్ట్ ప్రాంతంలో మాత్రం ఎలాంటి మార్పులు లేవనేది స్పష్టంగా కనిపిస్తుంది. రాష్ట్రంలో జరిగే నేరాలకు సింగరేణి కోల్ బెల్ట్ అమానుషమైన విషవ్యవస్థలో జరుగుతున్న నేరాలకు నక్కకి నాకలోకానికి ఉన్నంత వ్యత్యాసం ఉంటుందని అత్యున్నత స్థాయి మాజీ పోలీస్ అధికారి ఉమేష్ షర్రఫ్ ఐపీఎస్ 1996లోనే స్పష్టంగా చెబుతూ కొందరు కోల్ బెల్ట్ జర్నలిస్టులను హెచ్చరించడం విశేషం. అదే సమయంలో నాడు ఆదిలాబాద్ జిల్లాలో బెల్లంపల్లిలో యువ ఐపీఎస్ అధికారిగా ఏ.ఎస్పీ హోదాలో బాధ్యతలు చేపట్టిన డీజీపీ సి.వి ఆనంద్ కోల్ బెల్ట్ లో సింగరేణి కార్మిక సమైక్య సికాస పేరుతో జరుగుతున్న ఉద్యమాలను అణచివేయడంలో చెరగని ముద్ర వేసుకున్నారు. ఆసిఫాబాద్, మందారం, రెబ్బెన, నుండి మొదలు బెల్లంపల్లి, మందమర్రి, కాశీపేట, దేవాపూర్, రామకృష్ణపూర్, శ్రీరాంపూర్ వరకు సీ.వి ఆనంద్ లుంగీ ధరించి అత్యంత సామాన్య వేషధారణలో తిరుగుతూ కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు ఉద్యమాల నిర్మాణం గురించి ఎంతో స్టడీ చేశారు. కోల్ మాఫియా, నక్సల్ పేరిట నిధుల సేకరణ, నిరుపేదలను ఉద్యమం వైపు సాగేలా చేయడం, కార్మికులకు కనీస సదుపాయాలు లేవని కార్మికుల హక్కుల కోసం మొదలైన పోరాటాలు చివరకు కార్మిక సంఘాల నేతలను, అధికారులను, ఉద్యోగుల హత్యల పై ప్రత్యేక దర్యాప్తు చేశారు ఆనంద్. అంతకంటే ముందే ఫ్యూడల్ వ్యవస్థలో జడలు విప్పి కరాళ నృత్యం చేస్తున్న భూస్వామి ఆధిపత్యం, గుండాల దౌర్జన్యాలకు వ్యతిరేకంగా కంటికి కన్ను పంటికి పన్ను అనే సిద్ధాంతంతో జరిగిన దాడులకు కొలమానం లేకుండా పోయింది. మావోయిస్టుల గ్రూపులు కోల్ బెల్ట్ ప్రాంతాలలో పోటాపోటీగా చేసే దాడులను ఘనపరుస్తూ ప్రచారానికి అవసరమైన అన్ని వ్యవస్థలను తమ గుప్పెట్లో పెట్టుకొని అస్త్రాలుగా వాడుకొని కొందరు సంపన్నులుగా అవతరించడం జరిగిందనే ఆరోపణలు లేకపోలేదు. దాడులు, దౌర్జన్యాలు బెదిరింపులు, అక్రమ కేసులు కేవలం అక్కడ కనిపించే రోగ లక్షణం అయితే కోల్ బెల్ట్ సమాజంలో ఆస్తి, సంపద, అధికారం, హోదా, ఒక్క మాటలో చెప్పాలంటే అన్ని రకాల పెద్దరికం కొద్ది శాతంగా ఉన్న కోల్ బెల్ట్ ఆర్గనైజ్డ్ క్రైమ్స్ మాఫియా చేతుల్లోనే ఉండటంతో వివక్ష ఆధిపత్యంతో అవకాశాలు లేక ఆకలి, అసహనం, అసంతృప్తి పెరుగుతుంది. తొండ ముదిరి ఊసరవెల్లి అయింది అన్నట్లుగా సంపన్నులుగా ఎదిగిన కొందరు సికాస సానుభూతి పరులు కోల్ బెల్ట్ లో పొలిటికల్ మాఫియాగా ఎదిగి స్థానిక నాయకుల ద్వారా రాష్ట్ర ప్రభుత్వాలను శాసించడం అధికారంలో నిన్న కేసీఆర్ ఉన్న నేడు రేవంత్ రెడ్డి ఉన్న ఈ సిస్టమ్ నెత్తిమీద ఎక్కి తైతక్కలు ఆడటం కోల్ బెల్ట్ మాఫియాకు వెన్నతో పెట్టిన విద్యగా వస్తుంది. నిన్నటి వరకు మావోయిస్టులు తెలంగాణలోకి వచ్చిన నేపథ్యంలో వెంటనే అప్రమత్తం అయిన పోలీస్ శాఖ అవసరమైన చర్యలు తీసుకోవడం నుండి సైబర్ నేరగాళ్ళ దేశంలో ఎక్కడ ఏ మూలలో ఉన్న




పట్టుకునే తెలంగాణ పోలీస్ రెండు దశాబ్దాలుగా కోల్ బెల్ట్ లో వెలువడిన మావోయిస్ట్ కరపత్రాల కారకులైన వారిలో ఒక్కరంటే ఒకరిని కూడా పట్టుకోలేకపోవడం చూస్తే ఆ కీర్తి దేశంలో తెలంగాణకు మాత్రమే దక్కుతుంది. గత సంవత్సరం కర్రెగుట్ట ఎన్కౌంటర్ లో మృతిచెందిన యువ మావోయిస్ట్ నిరుపేద కుటుంబానికి చెందిన సధనపల్లి చందు అలియాస్ రవి ని ములుగు జిల్లా నుండి మంచిర్యాల జిల్లా మందమర్రి ప్రాంతానికి తీసుకువచ్చి చదువు పూర్తి చేసిన తర్వాత ఉద్యమానికి సమిధగా మార్చటం కనిపిస్తుంది. చందు ఎన్కౌంటర్ విషయంలో విచారణ చేయాల్సిన పోలీస్ అధికారులు విచారణ చేయకపోవడం కిందిస్థాయి పోలీస్ ఉద్యోగులు అనవసర జోక్యం చేసుకుని అసలు విషయాన్ని వెలుగులోకి రాకుండా కోల్ బెల్ట్ మాఫియాకు కొమ్ము కాయడం అక్కడ సాక్షాత్కరిస్తుంది. పై స్థాయిలో నలుగురు పోలీస్ అధికారులు తీరు పై అసంతృప్తి వ్యక్తం చేసిన డీజీపీ సొంత శాఖలో హైదరాబాద్ ఇంటెలిజెన్స్ నుండి ముఖ్యంగా కోల్ బెల్ట్ ప్రాంతం వరకు దృష్టి పెడితే పోలీస్ శాఖలోని బ్లాక్ షిప్స్ బాగోతం తోపాటుగా ఆర్గనైజ్డ్ క్రైమ్స్ తో కోట్ల రూపాయలు వెనకవేసుకున్న పోలీసుల వివరాలు వారి భాగస్వామ్యం బహిర్గతం కాదు. తెలుగు రాష్ట్రాల నుంచి దేశ నలుమూలలకు నక్సల్ ఉద్యమాన్ని విస్తరించిన మాజీ మావోయిస్టులు తిరిగి తమ ఇంటి గడప తొక్కిన తీరుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, తెలంగాణ పోలీస్ శాఖను మానవత్వం ఉన్న మనుషులుగా అత్యున్నతమైన స్థానంలో నిలబెట్టింది అనేది ఎంత నిజమో. కోల్ బెల్ట్ లో అన్ని రంగాలలో అన్ని ప్రభుత్వ వ్యవస్థలో అలుముకొనిపోయి ఉన్న ఆర్గనైజ్డ్ పొలిటికల్ మాఫియా వ్యవస్థ సమూల నిర్మూలనం జరగనిదే కోల్ బెల్ట్ లో శాంతి స్థాపన సమాజంగా మార్చే కృషి పరిపూర్ణం కాదు అనే అవశ్యకత గురించి అందుకోసం పోలీస్ బాస్, ఆప్యాయంగా పిలుచుకునే గల్లా లుంగీ అధికారి డీజీపీ సి.వి ఆనంద్ ఆలోచన చేయాలని అందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని నవనిర్మాణానికి శ్రీకారం చుట్టాలని ఆశిస్తున్నారు బెల్ట్ ప్రజలు..

## తెలంగాణ విద్యార్థి పరిషత్ టీజీవిపి ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా నోడల్ ఆఫీసర్ కి వినతిపత్రం అందజేత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

ఈ సందర్భంగా కామారెడ్డి జిల్లా అధ్యక్షులు గంధం సంజయ్ మాట్లాడుతూ కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అనేక సమస్యలు ఉన్నాయని నోడల్ ఆఫీసర్ కి దృష్టికి తీసుకు వెళ్ళామని అన్నారు. అలాగే కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థుల విద్యార్థులకు సరిగ్గా కూర్చోని చదువుకోవడానికి బెంచీలు లేవు గ్రౌండ్ ఉన్నప్పటికీ వర్షం పడ్డప్పుడు వాటర్ నిలుస్తున్నాయి, అలాగే కొన్ని కొన్ని కళాశాలలో మౌలిక వసతులు సరిగ్గా లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు గురవుతున్నారని నోడల్ ఆఫీసర్ కి దృష్టికి తీసుకువెళ్లారు. అలాగే దీనిపైన వెంటనే నోడల్ ఆఫీసర్ స్పందించి కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏవైతే సమస్యలు ఉన్నాయో వాటిని వెంటనే పరిష్కరించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. లేనియెడల జిల్లా కేంద్రంలో ధర్నాలు చేస్తామని హెచ్చరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కామారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జ్ ఎండి సమీర్ ఖాన్ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



## కామారెడ్డికి చేరిన భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ప్రచార జాత

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కామారెడ్డి జిల్లా కేంద్రానికి చేరిన ప్రచార జాత. కామారెడ్డి జిల్లా కేంద్రం మున్సిపల్ కార్యాలయం ముందు కామ్రేడ్ పని హారం రంగాచారికి పూలమాలతో నివాళులర్పించిన సిపిఐ నాయకులు అనంతరం మున్సిపల్ నుండి కొత్త బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అధికారంలో వచ్చి 12 సంవత్సరాలు అవుతున్న పేదలకు రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ఆమె అన్నారు. అదేవిధంగా మధ్యతరగతి పేద ప్రజలు కొనుగోలు చేస్తున్న నిత్యవసర ధరలను తగ్గించాలని, రైతుల సమస్యలు పరిష్కరించాలని, తప్పుడు వద్ద పాస్ పుస్తకాలను సరి చేసి ఇవ్వాలని అదేవిధంగా కార్మికుల కనీస వేతనాలు, పెంచిన పని గంటలను తగ్గించాలని అదేవిధంగా మహిళ బిల్లు ఆమోదించాలని కార్మిక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని కేంద్ర ప్రభుత్వం అంబానీ, ఆదాని, కార్పొరేట్ వ్యవస్థకు అనుకూలంగా పనిచేస్తుందని పెంచినటువంటి గ్యాస్ పెట్రోల్ ధరలను వెంటనే తగ్గించాలని డిమాండ్ చేశారు. ఆగస్టు 11 నుండి 14 వరకు ప్రచార జాత నిర్వహించి సెప్టెంబర్ 1న చలో ఢిల్లీ రామ్ లీలా మైదానంలో జరుగు బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆమె అన్నారు. ఒకటో తారీకు మార్పు కోసం చలో ఢిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జయప్రదం చేయాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు. పశ్య పద్మ మరియు కామారెడ్డి జిల్లా కార్యదర్శి. ఎల్. దశరథ్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి. పి. బాలరాజ్. జిల్లా నాయకులు ప్రవీణ్ ఎల్లయ్య సిద్ధిరాములు దేవయ్య నరసింహులు దేవరాజు హైదర్ జంపయ్య. శుక్రు. అహ్మదాబి. సురేష్ గంగాధర్. నరేష్ సమీర్ . లక్ష్మి మంజుల ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.






# జిల్లా నోడల్ ఆఫీసర్ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహణ

**నోడల్ ఆఫీసర్ షేక్ సలాం**

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

కామారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని జిల్లా నోడల్ ఆఫీసర్ కార్యాలయంలో నోడల్ ఆఫీసర్ షేక్ సలాం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నోడల్ ఆఫీసర్ షేక్ సలాం మాట్లాడారు. ఈ సంవత్సరం ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు 3746 రావడం జరిగిందని తెలిపారు, కామారెడ్డి ప్రభుత్వ కళాశాలలో ఒకేషన్లో295 మంది విద్యార్థులు, జనరల్లో663 విద్యార్థులు అడ్మిషన్లు తీసుకోవడం జరిగిందని, గర్ల్స్ జూనియర్ కళాశాలలో ఒకేషన్లో 256 మంది విద్యార్థులు జనరల్లో 175 మంది విద్యార్థులు అడ్మిషన్ తీసుకోవడం జరిగిందని తెలిపారు. ఇప్పటివరకు 8 వందల మంది విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు తీసుకోవడం జరిగిందని 9 వందల మంది విద్యార్థులు 500 నుండి 600 మార్కులు సాధించడం జరిగిందని అన్నారు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ చేతుల మీదుగా విద్యార్థులకు ఉచితంగా నోటుబుక్స్ పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు, ప్రభుత్వ కళాశాలపై నమ్మకంతో




విద్యార్థి తల్లిదండ్రులు ప్రభుత్వ కళాశాలలో 8 వందలకు పైగా ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు తీసుకున్నందుకు విద్యార్థి తల్లిదండ్రులకు ప్రత్యేకంగా అభినందనలు కృతజ్ఞతలు తెలుపుతున్నాను అన్నారు. మంచి నాణ్యమైన అధ్యాపకులచే ప్రభుత్వ కళాశాలలో మంచి బోధన అందించడం జరుగుతుందని తెలిపారు.

## ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే 'కళ్యాణ లక్ష్మి'పై స్టే బిఆర్ఎస్ నాయకుడు గోవర్ధన్ ధ్వజం

నాంపల్లి నీలగిరి వార్త ఆగస్టు 14:

కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్లక్ష్య వైఖరి వల్లే పేదలకు ఆసరాగా నిలిచే 'కళ్యాణ లక్ష్మి', 'షాదీ ముబారక్' పథకాలపై న్యాయస్థానం స్టే విధించిందని బిఆర్ఎస్ యువ నాయకులు బుడిగపాక గోవర్ధన్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. సమాజంలోని పేదింటి ఆడబిడ్డలకు ఈ పథకాల ఫలాలు అందకూడదనే ఉద్దేశంతోనే ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని ఆయన ఆరోపించారు. కౌంటర్ దాఖలు చేయడంలో హైకోర్టులో దాఖలైన పిటిషన్‌పై కౌంటర్ దాఖలు చేయడానికి ఉన్నత న్యాయస్థానం పలుమార్లు అవకాశం ఇచ్చినా ప్రభుత్వం స్పందించకపోవడం వారి నిర్లక్ష్యానికి, అలసత్వానికి ప్రత్యక్ష నిదర్శనమని గోవర్ధన్ విమర్శించారు. స్టే ఎత్తివేసేలా చర్యలు తీసుకోవాలిఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి, ఉన్నత న్యాయస్థానంలో బలమైన కౌంటర్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ పథకాలపై ఉన్న స్టే ఎత్తివేసేలా చట్టపరమైన చర్యలు తీసుకుని, పేద కుటుంబాలను ఆదుకోవాలని ఆయన కోరారు.

# హమాలీల సమస్యలు పరిష్కరించాలి

**తాండూర్‌లో సీఐటీయూ ఆధ్వర్యంలో ర్యాలీ,**

నీలగిరి వార్త:

హమాలీ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో శుక్రవారం తాండూర్‌లో ర్యాలీ నిర్వహించి, తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ జ్యోత్స్నకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా హమాలీల సంఘం సీఐటీయూ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు గుమాస ప్రకాష్, సీఐటీయూ మంచిర్యాల జిల్లా సహాయ కార్యదర్శి దాగం రాజారాం మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం హమాలీలకు ఇచ్చినదూరి మల్లేష్, చింతపురి లక్ష్మణ్, ధర్మరాజుల వెంకటేష్, చదువుల రవీందర్, తోగారి శ్రీను, తాండూర్ మల్లేష్, మాసాడి సుధాకర్, కొండు రాములు, ఆయిళ్ల శంకర్, పుట్ట రమణ, రుకుంబాపు, మాసాడి తిరుపతి, లెక్కల జగదీష్, ధరణి బుచ్చయ్య, ఒడ్నాల చందు, ఇందూరి బానేష్, కామెరా బాపు తదితరులు పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ లకు అన్ని శాఖల లో కార్యక్రమాలలో స్థానం కల్పించాలి

**నవాబుపేట్ మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షులు గోపాలకృష్ణ**

**తమ డిమాండ్లను పరిష్కరించాలి అని ఎంపీడీవోకు.ఎంపీ ఓ కు వినతి పత్రం అందజేత**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట్

నవాబుపేట్ మండల ఉప్ప సర్పంచ్ల సంఘం అధ్యక్షులు. గోపాలకృష్ణ మాట్లాడుతూ. మా ఉప సర్పంచ్ల పరిష్కారం కోసం ప్రజా సేవలను గుర్తించి మాకు అభివృద్ధి కార్యక్రమాలలో తగిన ప్రాధాన్యత ఇస్తూ మా డిమాండ్లను పరిష్కారం కోసం ప్రభుత్వం పైన అధికారులకు తెలుపుతూ మీ పరిధిలో ఉన్న మా డిమాండ్ ను పరిష్కరించగలరని కోరుచున్నాము

మా డిమాండ్లు ప్రభుత్వపరంగా మాకు మా సేవలను గుర్తించి( 5000) రూపాయల గౌరవేతనం ఇచ్చే విధంగా చూడాలి అభివృద్ధి పనుల శంకుస్థాపన శిలాఫలకాలపై నా పేర్లు వచ్చేటట్లు చూడాలి. పంచాయితీ పరిపాలన పరమైన ప్రతి తీర్మానం పైన సర్పంచ్ కార్యదర్శి తో పాటు మా ఉప సర్పంచ్ల సంతకం తప్పనిసరిగా చేసేటట్లు సహకరించాలి మండల పరిధిలోను అభివృద్ధి పనుల విషయంలో ప్రభుత్వపరంగా వచ్చే పతాకాలను సంబంధించిన ప్రతి విషయాన్ని మా ఉప్ప సర్పంచులకు కూడా సమాచారము అందేటట్లు చూడాలి మండల సర్వసభ సమావేశానికి ఉపసర్పంచ్ లను కూడా ఆహ్వానించి ఎందుకంటే గ్రామాల అభివృద్ధిలో వాళ్ల యొక్క బాగా సౌమ్యాన్ని పాలుపంచుకునేటట్లు చూడాలి

పై విషయాలను డిమాండ్స్ ను



తప్పనిసరిగా మా ఉపసర్పంచ్ లకు నెరవేర్చేలా ఆత్మ గౌరవాన్ని కాపాడేటట్లు కృషి చేయాలని మండల అధికారులను కోరడం జరిగింది ఈ కార్యక్రమంలో. ఎల్లకొండ ఉప సర్పంచ్ పెంటని రామచందర్, మైతాఫ్ ఖాన్ గూడ, ఉప సర్పంచ్ రాజశేఖర్ రెడ్డి, ముబారక్పూర్ ఉప్ప సర్పంచ్ వడ్ల పార్వతమ్మ రాములు, కరచర్ల ఉప సర్పంచ్ ప్రభావతి రత్నం, మాదారం ఉప సర్పంచ్ ఆనందం, తిమ్మారెడ్డిపల్లి ఉప్ప సర్పంచ్ మల్లేశం, యావపూర్ ఉపసర్పంచ్ లక్ష్మీ ప్రవీణ్, మూలమాడ ఉప సర్పంచ్ శ్రీనివాస్, ఆర్కతల ఉప సర్పంచ్. శివ నీల బాగయ్య, చించల్పేట్ ఉప్ప సర్పంచ్ బాల్రాజ్, మినపల్లి కాలం ఉప్పా సర్పంచ్ అంజి యాదవ్, ఎక్ మామిడి ఉప్ప సర్పంచ్ నాగరాజ్ వివిధ గ్రామాల ఉపసర్పంచ్ తదితరులు పాల్గొన్నారు

# లెక్చరర్స్ కాలనీలో ఏ ఎన్ మొబైల్ షాప్ ఘనంగా ప్రారంభోత్సవం

నీలగిరి వార్త

లెక్చరర్స్ కాలనీ డివిజన్ లోని ఎల్లారెడ్డి కాలనీ మెయిన్ రోడ్డులో నిర్వాహకులు పాలడుగు ఉపేందర్-- ఉమా దంపతులు నూతనంగా ఏర్పాటు చేసిన ఏఎన్ మొబైల్ షాప్ ను శుక్రవారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామల్ మరియు సిఐ అంజపల్లి నాగమల్లు ముఖ్య అతిథులుగా విడివిడిగా హాజరై నిర్వాహకులతో కలిసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత స్వశక్తితో ఎదిగేందుకు ఆసక్తి చూపడం చాలా అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నిర్వాహకులను అభినందించారు. వినియోగదారులకు నాణ్యమైన సేవలను అందించి వారి మన్నలను పొంది మరిన్ని నూతన శాఖలు ఏర్పాటు చేయగలరని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఎమ్మెల్యేను శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా నిర్వహకులు మాట్లాడుతూ అన్ని రకాల మొబైల్ వస్తువులు నాణ్యత కూడిన నాణ్యమైన వస్తువులు మా దగ్గర అందుబాటులో ఉన్నాయని పరిసర ప్రాంతాల ప్రజలు అందుబాటులో ఉండే విధంగా ఇక్కడ మొబైల్ షాప్ ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిరాల మండల కాంగ్రెస్ అధ్యక్షులు పచ్చిపాల వెంకన్న యాదవ్, పచ్చిపాల సుమతి తుంగతుర్తి బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు మరియు బంధుమిత్రులు స్నేహితులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# అతికొద్ది కాలంలోనే జిల్లా స్థాయి ఉత్తమ సిబిఎస్ఇ విద్యాలయంగా సంస్కృతి స్కూల్





**ఇంటర్నేషనల్ ఎక్లెన్స్ అవార్డు అందుకున్న సంస్కృతి స్కూల్**

**ఐఏఎస్ ఐపీఎస్ చేతుల మీదుగా సంస్కృతి స్కూల్ డైరెక్టర్ పి జై కాంత్ రెడ్డి ప్రవీణ్ గార్లకు ప్రశంస పత్రం అందజేత**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట మండలం

నవాబుపేట మండల కేంద్రంలోని సంస్కృతి స్కూల్ సాధిస్తున్న విజయాలకు స్కూల్ యజమాన్యం ఆనందోత్సవాలను పంచుకున్నారు. సాంస్కృతి స్కూల్ జిల్లా స్థాయి ఉత్తమ సి బి ఎస్ సి విద్యాలయంగా సాంస్కృతి స్కూల్ నవపేట్ ను ఎంపిక చేయడం చాలా గర్వకారణం సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్ విమెన్ రైట్స్ కౌన్సిల్ సంస్థ వారి ఆధ్వర్యంలో నవాపేట్ సాంస్కృతి స్కూల్కి ఇంటర్నేషనల్ ఎక్స్ లెన్సి అవార్డు ప్రకటించడం జరిగింది ఆగస్టు 15 80వ స్వాతంత్ర వారోత్సవాల సందర్భంగా వివిధ రంగాల్లో రాణిస్తున్న సంస్థల అదేవిధంగా వ్యక్తులకు తెలంగాణ సరస్వత పరిషత్ కింగ్ కోటి హైదరాబాద్ భవన్లో జరిగిన ఈ కార్యక్రమంలో కౌన్సిల్ నేషనల్ చైర్మన్ కొప్పుల విజయ్ కుమార్ వాయిస్ చైర్మన్ వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్ హోల్డర్ వై ఆర్ ఆర్ మోహన్ రావు చీఫ్ అడ్వైసర్ మార్గం విజయ్ పటేల్ సౌత్ ఇండియా చైర్మన్ జూపల్లి తిరుపతిరావు హ్యూమన్ రైట్స్ సభ్యులు ఐఏఎస్ అదేవిధంగా ఐపీఎస్ అధికారుల సమక్షంలో సాంస్కృతి స్కూల్ నవపేట్ మండల వికారాబాద్ జిల్లా డైరెక్టర్ పి జయ కాంత్ రెడ్డి ఎస్ ప్రవీణ్ కు ప్రశంస పత్రం మేమా టో బహూకరించడం జరిగింది జిల్లా స్థాయి ఉత్తమ సిబిఎస్ఈ విద్యాలయంగా సంస్కృతి స్కూల్ నవపేట్ ఎంపిక కావడం చాలా గర్వకారణమని యజమాను సంతోష వ్యక్తం చేశారు సోషల్ జస్టిస్ ఫర్ వరల్డ్.

# పత్తి దిగుబడి పెంపుపై రైతులకు అవగాహన

## ఎంసీపీ కార్యక్రమంపై వ్యవసాయ శాఖ శిక్షణ

నీలగిరి వార్త

పత్తి పంటలో అధిక దిగుబడులు సాధించడంతో పాటు నాణ్యమైన పత్తి ఉత్పత్తి చేయడమే లక్ష్యంగా మిషన్ ఫర్ కాటన్ ప్రొడక్టివిటీ (ఎంసీపీ) కార్యక్రమంపై రైతులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సుష్మా మాట్లాడుతూ.. పత్తి సాగులో శాస్త్రీయ పద్ధతులను పాటించడం ద్వారా ఉత్పాదకతను గణనీయంగా పెంచుకోవచ్చని తెలిపారు.పత్తి సాగులో రైతులు ఎదుర్కొనే సమస్యలు, పంటలో మొక్కల పెరుగుదలను నియంత్రించే విధానాలు, సరైన సమయంలో క్లిప్పింగ్ పద్ధతి చేపట్టడం, చీడపీడలను గుర్తించి సకాలంలో నివారణ చర్యలు తీసుకోవడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా పంటకు అవసరమైన పోషకాలను సమతుల్యంగా అందించడం ద్వారా మొక్కల ఆరోగ్యకరమైన పెరుగుదలతో పాటు దిగుబడి పెరుగుతుందని వివరించారు.రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచించే శాస్త్రీయ సాగు పద్ధతులను తప్పనిసరిగా పాటించాలని సుష్మా సూచించారు. పత్తి పంటలో అధికంగా పురుగుమందులు వినియోగించకుండా అవసరాన్ని బట్టి సమగ్ర చీడపీడల యాజమాన్య పద్ధతులను అవలంబించాలని తెలిపారు.రైతులకు పంట సాగు సమయంలో ఎదురయ్యే సమస్యలపై ఎప్పటికప్పుడు వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించి సలహాలు తీసుకోవాలని సూచించారు. ఎంసీపీ ద్వారా పత్తి ఉత్పాదకత పెంచి రైతులకు మెరుగైన ఆదాయం అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు వెంకటేష్, రాకేష్, మౌనికతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.



# కొత్త పింఛన్ల కోసం అర్హులు దరఖాస్తు చేసుకోండి

**అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి**

**నారెగూడ గ్రామ సర్పంచ్ ఎల్వర్తి దీపిక దశరథ్**

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట్ మండలశీ

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు కృషి చేస్తోందని గ్రామ సర్పంచ్ ఎల్వర్తి దీపిక దశరథ్. తెలిపారు. ముఖ్యంగా పేదలు, వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన వర్గాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా అండగా నిలవాలనే లక్ష్యంతో చర్యలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. నవాబు పెట్ మండల నారెగుడ గ్రామ పరిధిలో కొత్త పింఛన్ల కోసం అర్హులైన లబ్ధిదారుల నుంచి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని తెలిపారు. దరఖాస్తులను పరిశీలించి ఆన్‌లైన్‌లో నమోదు చేసే ప్రక్రియ కూడా కొనసాగుతోందన్నారు. నారెగూడ గ్రామంలో లో ఇప్పటివరకు కొత్త పింఛన్ కోసం దరఖాస్తు చేసుకోని అర్హులైన లబ్ధిదారులు ఎవరైనా ఉంటే ఆలస్యం చేయకుండా తమ వివరాలను సమర్పించాలని ఎల్వర్తి దీపిక దశరథ్ కోరారు. అర్హులైన వారు అవసరమైన వివరాలు, సంబంధిత పత్రాలతో తనను సంప్రదించడంతో పాటు గ్రామ పంచాయతీ కార్యాలయంలో కార్యదర్శి



ద్వారా కూడా దరఖాస్తు వివరాలను సమర్పించవచ్చని సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా ప్రజలకు అవసరమైన సమాచారం అందిస్తూ, దరఖాస్తు ప్రక్రియలో సహకరిస్తామని తెలిపారు. పింఛన్ కోసం అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు దరఖాస్తు చేసుకోని వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అమ్మల సమక్షంలో అంగరంగ వైభవంగా అన్నప్రాసన

నీలగిరి వార్త

మాదారం అంగన్వాడీ సెంటర్--5లో చిన్నారి బక్కి శెట్టి లాస్యశ్రీ అన్నప్రాసన కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. అంగన్వాడీ టీచర్ నడిపెల్లి యాదలక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుసునపల్లి లక్ష్మణ్ చిన్నారి లాస్యశ్రీకి తన చేతుల మీదుగా అన్నప్రాసన చేయించారు. అనంతరం అంగన్వాడీ సెంటర్ లబ్ధిదారులు, నాయకులు చిన్నారిని నిండు మనసుతో ఆశీర్వదించారు.కార్యక్రమం అనంతరం మదర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించి చిన్నారుల ఆరోగ్యం, పోషణ, అంగన్వాడీ సేవలపై చర్చించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన సర్పంచ్ కుసునపల్లి లక్ష్మణ్, ఉప సర్పంచ్ సూరం దామోదర్‌రెడ్డి, వార్డు సభ్యురాలు మీస లలితలను అంగన్వాడీ టీచర్ యాదలక్ష్మి, కుసునపల్లి మీనా పూలమాలలు అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శ్రీవాణి, నాయకులు వెంకటేశ్వర్లు, అంగన్వాడీ లబ్ధిదారులు, చిన్నారుల తల్లులు, పిల్లలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమం విస్మరించిన బీజేపీ ప్రభుత్వం

## ---మధరానగర్ లో సిపిఐ ప్రజా జాతలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అందె స్వామి

నీలగిరి వార్త

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, చిగురుమామిడి మాజీ జెడ్పీటీసీ అందె స్వామి విమర్శించారు. కరీంనగర్ జిల్లా గంగాధర మండల కేంద్రంలోని మధురానగర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద శుక్రవారం జరిగిన సిపిఐ ప్రచార జాతా సభలో అందె స్వామి మాట్లాడారు. మూడు పర్యాయాలుగా అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. విద్య, వైద్యాన్ని పేదలకు అందించడం లేదని, నిత్యావసర , కార్మికగా నిర్వహించిన ఈ ప్రచార జాతాకు సిపిఐ గంగాధర మండల కార్యదర్శి ఎస్.కె.మౌలానా ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, జాతా కో-ఆర్డినేటర్లు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, నాగెల్లి లక్ష్మారెడ్డి, మహిళా సమాఖ్య నాయకులు బీర్ల పద్మ, కొట్టె అంజలి, ఏఐవైఎఫ్ నాయకులు బామండ్లపెల్లి యుగేందర్, సంతోష్ చారి, సిపిఐ నాయకులు బాకం ఆంజనేయులు, రమేష్, బీర్ల స్వాతి, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

# టాక్సిక్ కోసం కియారా చాలా కష్టపడింది

## నటుడు యశ్ ప్రశంసలు



సినీ ప్రియులు ఎంతో ఎదురుచూస్తోన్న 'టాక్సిక్' మరికొన్నిరోజుల్లో ప్రేక్షకుల ముందుకు రానుంది. యశ్ హీరోగా గీతూ మోహన్‌దాస్ తెరకెక్కించిన ఈ సినిమా ఆగస్టు 26న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది . తాజాగా ఈ సినిమా ఆడియో లాంచ్ ఈవెంట్‌ను ముంబయిలో నిర్వహించారు. ఈ సందర్భంగా యశ్ మాట్లాడుతూ.. కియారపై మరోసారి ప్రశంసలు కురిపించారు. కియార నిబద్ధత ఉన్న నటి. ఆమె ఈ సినిమా షూటింగ్‌కు వచ్చినప్పుడు నేను కొంచెం ఆందోళన పడ్డాను. ఎందుకంటే ఈ పాత్ర చాలా కఠినంగా ఉంటుంది. వర్షంలో తడిసే ఓ సన్నివేశం సులభంగా అయిపోతుందని అనుకున్నాం. కానీ, దానికి చాలా సమయం పట్టింది. ఆమె చాలా కష్టపడింది. ఆమె ప్రెగ్నెంట్ అని తెలిసిన తర్వాత కూడా అంతే అంకిత భావంతో సెట్స్‌కు వచ్చింది. నాతో పాటు గీతూ మోహన్‌దాస్ కూడా చాలా టెన్షన్ పడింది. మేమిద్దరం సెట్‌లో కియారకు బౌన్సర్లు, బాడీగార్డ్‌లుగా మారి జాగ్రత్తగా చూసుకున్నాం. ఆమె పడ్డ కష్టానికి తగిన గుర్తింపు కచ్చితంగా వస్తుంది. ఈ సినిమా ఆమె కెరీర్‌లోనే ప్రత్యేకంగా నిలుస్తుందని అన్నారు. ఇక ఇటీవల బెంగళూరులో జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లోనూ కియారను యశ్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ సినిమా ప్రకటించినప్పటి నుంచి తాను ఎన్నో ఎదుర్కోవాల్సి వచ్చిందన్న యశ్.. ఎవరి మాటలనూ పట్టించుకోకుండా మనం చేయాల్సింది చేస్తూ వెళ్లడమేనని అన్నారు. ఇక ఈ సినిమా రన్‌టైమ్ 3 గంటల 11 నిమిషాలంటూ ప్రచారం జరుగుతోంది. సినిమాలో అధికంగా రక్తపాతం, యాక్షన్ సన్నివేశాలు ఉన్నాయనే వార్తలు వస్తున్నాయి. వీటిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. కేవీఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై భారీ స్థాయిలో విడుదల కానున్న ఈ సినిమాలో యశ్‌కు జోడీగా నయనతార, కియారా అద్వాణీ, రుక్మిణి వసంత్, హ్యూమా ఖురేషి, తారా సుతారియా నటించారు.

# శ్రీను వైట్ల దర్శకత్వంలో శర్వానంద్

టాలీవుడ్‌లో మరో ఆసక్తికరమైన క్రేజీ కాంబినేషన్ అధికారికంగా పట్టాలెక్కింది. వైవిధ్యమైన కథలతో ప్రేక్షకులను అలరించే చార్మింగ్ హీరో శర్వానంద్, విలక్షణమైన కామెడీ టైమింగ్‌తో కూడిన ఎంటర్‌టైనర్లను తెరకెక్కించే ప్రముఖ దర్శకుడు శ్రీను వైట్ల దర్శకత్వంలో తొలిసారిగా కలిసి పనిచేస్తున్నారు. వీళ్లిద్దరి కలయికలో రాబోతున్న ఈ సరికొత్త ప్రాజెక్ట్‌పై టాలీవుడ్ వర్గాల్లో మరియు ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అనిల్ సుంకర నిర్మాణంలో ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై ఈ చిత్రం తెరకెక్కుతుండగా తాజాగా ఈ సినిమా టైటిల్‌తో పాటు పూజా కార్యక్రమాలు ఘనంగా జరుపుకున్నారు. ఇక ఈ సినిమాకు మేకర్స్ 'జార్జ్ క్రిష్' అనే క్రేజీ టైటిల్‌ను ఖరారు చేశారు. శ్రీను వైట్ల మార్క్ ఎంటర్‌టైన్‌మెంట్, శర్వానంద్ ఎనర్జిటిక్ యాక్టింగ్ ఈ సినిమాకు ప్రధాన హైలైట్‌గా నిలవనున్నాయి. సినిమా ప్రారంభోత్సవ రోజే విడుదల తేదీని ప్రకటించి మేకర్స్ అందరినీ ఆశ్చర్యపరిచారు. ఇక ఈ పూర్తి స్థాయి వినోదాత్మక చిత్రాన్ని వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా జనవరి 14న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు అధికారికంగా ప్రకటించారు.

# ఓ కుటుంబ కథా చిత్రమ్...విశ్వనాథ్ అండ్ సన్స్




కొన్నేళ్లుగా కుటుంబ కథలు అరుదుగా తెరకెక్కుతున్నాయి. అగ్ర కథానాయకులైతే అటువైపు దృష్టిపెట్టడమే మానేశారు. ఈమధ్యే మళ్లీ ఆ కథలకు పూర్వ వైభవం వస్తున్నట్టు అనిపిస్తోంది. పలువురు యువ దర్శకులు కుటుంబ కథలపై మళ్లీ దృష్టిపెడుతున్నారు. దర్శకుడు వెంకీ అట్లూరి తమిళ కథానాయకుడు సూర్యతో 'విశ్వనాథ్ అండ్ సన్స్' సినిమా ద్వారా అదే ప్రయత్నం చేశారు. సంజయ్ విశ్వనాథ్ (సూర్య) ఓ సంపన్న కుటుంబానికి చెందిన వారసుడు. పేరున్న వ్యాపారవేత్త అయినా, 40 ఏళ్లు వచ్చినా వివాహం చేసుకోడు. తల్లి (రాధిక శరత్‌కుమార్) మాత్రం పెళ్లి చేసుకోవాలని, వారసుడిని కని ఇవ్వాలని పోరు పెడుతుంటుంది. దాంతో అమెరికా వెళ్లి సరోగసి ద్వారా ఓ బాబుని కని ఇంటికి తీసుకొస్తాడు. కానీ ఊహించని రీతిలో ఆ చిన్నారి అనారోగ్యానికి గురవుతాడు. చికిత్స చేసే క్రమంలో ఆ చిన్నారికి కన్నతల్లి అవసరం ఏర్పడుతుంది. దాంతో ఆమెని వెతుక్కుంటూ మళ్లీ అమెరికా వెళతాడు సంజయ్ విశ్వనాథ్. మరి తన బాబుకు జన్మనిచ్చిన తల్లి దొరికిందా? ఇంతకీ ఆమె ఎవరు? అమెరికా నుంచి ఇండియాకి రావడానికి అంగీకరిస్తుందా? లేదా? సంజయ్ పెళ్లి విషయంలో తన తల్లి కోరికని నెరవేర్చాడా?

సంజయ్ జీవితంలో మదన కామేశ్వరి అలియాస్ మ్యాడీ (మమిత బైజు) ఎలా వచ్చింది? తదితర విషయాలన్నీ హృద్యంగా చిత్రీకరించారు. ఇంటిల్లిపాదీ కలిసి ఆస్వాదించే స్వచ్ఛమైన వినోదం, భావోద్వేగాలున్న సినిమా ఇది. హృదయాల్ని హత్తుకునే ఓ కుటుంబ కథని తెరపైకి తీసుకొచ్చారు వెంకీ అట్లూరి. తన శైలి క్లాస్, పరిణతితో కూడిన రచనతో సూర్యలోని క్లాస్ నటుడిని ఆవిష్కరించిన తీరు ఈ సినిమాకి హైలైట్. హీరో హీరోయిన్ల మధ్య వయసు తేడా, సరోగసీ ద్వారా కన్న బిడ్డతో ముడిపడిన భావోద్వేగాలు ఈ కథకు కొత్తదనం తీసుకొచ్చాయి. సంజయ్ – మ్యాడీ కలిసినప్పటి నుంచి సినిమాలో సందడే సందడి. ముఖ్యంగా సంజయ్ తల్లితో కలిసి మ్యాడీ చేసే అల్లరి చాలా బాగుంటుంది. కొన్ని సున్నితమైన సన్నివేశాల్ని దర్శకుడు డీల్ చేసిన తీరు చాలా బాగుంటుంది. సూర్య, మ్యాడీ బంధం ఏ తీరానికి చేరుతుందన్న ఆసక్తిని రేకెత్తిస్తూ ద్వితీయార్ధం మొదలవుతుంది. అయితే, కోర్ట్ సన్నివేశాలు, ఆ తర్వాత చోటు చేసుకునే నాటకీయ పరిణామాలతో వచ్చే సీన్లు పెద్దగా ఆకట్టుకోకపోగా కథ అక్కడక్కడే తిరుగుతున్నట్టు అనిపిస్తుంది. అంతలోనే రాధిక పాత్ర నేపథ్యంలో వచ్చే మలుపుతో కథ అనూహ్యంగా మరో దారిని తీసుకుంటుంది. దాంతో సినిమా కాస్త పక్కదారి పట్టినట్లు అనిపిస్తుంది. అంజలీదేవి (రవీనా టాండన్), ఆమె కూతురు, తల్లిదండ్రులతో ముడిపడిన సన్నివేశాల్లో కొన్ని భావోద్వేగాలు, నాజర్ పాత్రతో కొంత హాస్యం పండటం సినిమాకి కలిసొస్తుంది. ఈ కథకు ముగింపు కూడా క్లాస్‌గానే ఉంటుంది. ఇలాంటి కథలకు ఇదే సరైన ముగింపు అనిపిస్తుంది కానీ, మరింత హంగామా కోరుకునేవాళ్లకు అది సంతృప్తిని ఇవ్వకపోవచ్చు. సూర్యలోని క్లాస్ నటుడిని పూర్తిగా వాడుకున్న సినిమా ఇది. ఆయన పండించిన భావోద్వేగాలు సినిమాకి హైలైట్. మ్యాడీగా మమిత బైజు నటన ఈ సినిమాకి ప్రధాన ఆకర్షణ. జీవీ ప్రకాశ్‌కుమార్ పాటలు, నేపథ్య సంగీతం సినిమాకి బలం. విజువల్స్ ఆకట్టుకుంటాయి. దర్శకుడు వెంకీ రచన, మాటలు చాలా బాగున్నాయి.

# అతీంద్రియ శక్తుల హర్రర్ స్టోరీ

# అగధ

ఈ వారం వరుస చిత్రాలు బాక్సాఫీస్‌కు క్యూ కట్టాయి. వాటిలో 'అగధ' ఒకటి. చిన్నప్పుడే తల్లిదండ్రుల్ని కోల్పోయిన ఓ యువతి మహాదేవి (కామాక్షి భాస్కర్ల). బాబాయ్ (భానుచందర్) దగ్గర వాళ్ల పిల్లలతో కలిసే పెరుగుతుంది. అనుకోకుండా ఓ రోజు ఓ దైవ శక్తి కనిపించి ఆమెను ఓ కొత్త మార్గంలో నడిపిస్తుంది. అప్పట్నుంచి ఆ శక్తి చెంతనే గడుపుతూ పెరిగి పెద్దదవుతుంది. అక్కడికి ఓ సాధువు వచ్చి కొన్ని యంత్ర, తంత్ర విద్యల్ని నేర్పించి, వాటిని ప్రజల మంచి కోసం ఉపయోగించాలని కోరతాడు. అప్పట్నుంచి ప్రజల్ని వేధించే అతీత శక్తుల నుంచి కాపాడుతూ పేరు సంపాదిస్తుంది. అందుకే ఆ చుట్టు పక్కల ప్రాంతాల్లో మహాదేవి అంటే ఎంతో పేరు. అలాంటి మహాదేవిని పెంచిన బాబాయ్ కుటుంబానికి అగధ అనే అతీత శక్తి నుంచి ముప్పు ఏర్పడుతుంది. గర్భంతో ఉన్న బాబాయ్ కూతురు ఆత్మహత్య చేసుకుంటుంది. ఆమెతోపాటు మరిన్ని మరణాలూ చోటు చేసుకుంటాయి. దాంతో తన కుటుంబాన్ని కాపాడుకోవడానికని సొంతూరికి వెళ్లాక అక్కడ మహాదేవికి ఎలాంటి పరిస్థితులు ఎదురయ్యాయి?ఇంతకీ అగధ ఎవరు?మహాదేవి కుటుంబాన్నే లక్ష్యంగా చేసుకోవడానికి కారణమేమిటి?దైవిక శక్తుల అండ ఉన్న మహాదేవికీ, అగధకీ మధ్య పోరాటం ఎలా సాగింది?ఎవరు గెలిచారన్నది చిత్ర కథ. చాలా రోజుల తర్వాత కేవలం భయాన్ని, థ్రిల్‌ని పంచడమే లక్ష్యంగా రూపొందిన సినిమానే... 'అగధ'. థ్రిల్లర్ సినిమాలకి తగ్గ వేగం ఇందులో కొరవడినా... ఆసక్తిని రేకెత్తించే కథా ప్రపంచంతోనూ, గాఢతతో కూడిన సన్నివేశాలతోనూ సినిమా చాలావరకూ లక్ష్యాన్ని

అందుకుందీ చిత్రం. దైవ శక్తికీ, చీకటి శక్తికీ మధ్య సాగే పోరాటం చాలా సినిమాల్లో చూసినా అగధ చుట్టూ మలిచిన హారర్ సన్నివేశాలు, ద్వితీయార్ధంలో అనూహ్యమైన మలుపులు సినిమాని ప్రత్యేకంగా మార్చాయి. హత్యల వెనకున్న అసలు కారణాల్ని మహాదేవి తనకు తెలిసిన విద్యల్ని ఉపయోగిస్తూ పరిశోధించే తీరు సినిమాకి హైలైట్. అసలు గుహలో ఉన్న అగధ ఎవరనే అంశంతోపాటు, ఆ రోజు గుహలోపల ఏం జరిగిందనే విషయాల చుట్టూ సాగే ద్వితీయార్ధంలో అనూహ్యమైన మలుపులు రక్తికట్టిస్తాయి. ముఖ్యంగా కథానాయకుడి పాత్రలో రెండో కోణం, అగధ ఆత్మ తరచూ ఎవరో ఒకరిలోకి దూరిపోయి చేసే హంగామా ఆకట్టుకుంటాయి. అయితే, కథలో ఒక దశ దాటిన తర్వాత ఇన్ని మలుపులా అనిపిస్తాయి. పతాక సన్నివేశాల్లో కాలయంత్రంతో ప్రతినాయకుడిని బంధీగా మార్చడమనే అంశం కొత్తగా ఉంటుంది. మొత్తంగా చాలా రోజుల తర్వాత పూర్తిస్థాయి హారర్ థ్రిల్లర్ సినిమా అనుభూతిని పంచడంలో ఈ చిత్రం విజయం సాధించింది. కథకుడిగా కంటే దర్శకుడిగా సినిమాపై ప్రభావం చూపించారు ఎం.ఎస్.రాజు. అతీత శక్తులతో కూడిన కథా నేపథ్యం ఆసక్తిని రేకెత్తించినా, కథన రచన పాత పద్ధతుల్లోనే సాగింది. నిర్మాతగా ఆయన సినిమాల్లో కనిపించిన ప్రమాణాలకు తగ్గట్టుగానే, దర్శకుడిగా ఈ సినిమాని నాణ్యంగా తెరపైకి తీసుకొచ్చారు.







# 16న ఇరుముడి ప్రీరిలీజ్ వేడుక

మాస్ మహారాజా రవితేజ నటిస్తున్న తాజా చిత్రం 'ఇరుముడి' శివ నిర్వాణ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలున్నాయి. కాగా, ఈ చిత్రానికి సంబంధించి మేకర్స్ ఒక క్రేజీ అనౌన్స్‌మెంట్ ఇచ్చారు. సినిమా విడుదల తేదీ దగ్గర పడుతుండటంతో చిత్ర యూనిట్ ప్రమోషన్ కార్యక్రమాలను వేగవంతం చేసింది. ఇందులో భాగంగా ఆగస్టు 16న హైదరాబాద్‌లోని శిల్పకళా వేదిక వేదికగా 'ఇరుముడి' ప్రీ రిలీజ్ వేడుకను అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు అధికారికంగా ప్రకటించారు. రవితేజ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'మల్లెపూల పల్లకి' పాటను విడుదల చేయనున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి విడుదలైన ట్రైలర్ ప్రేక్షకులను విపరీతంగా ఆకట్టుకుంటూ యూట్యూబ్‌లో ట్రెండ్ అవుతోంది. భక్తి, కుటుంబ భావోద్వేగాలు, యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న ఈ చిత్రంలో ప్రియా భవాని శంకర్ హీరోయిన్‌గా నటిస్తుండగా, జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. మైత్రి మూవీ మేకర్స్ పతాకంపై నవీన్ యర్నేని, వై. రవిశంకర్ ఈ చిత్రాన్ని నిర్మించారు. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం ఆగస్టు 21న ప్రపంచవ్యాప్తంగా భారీ స్థాయిలో థియేటర్లలో విడుదల కానుంది.

# విశ్రాంతిని ఎంజాయ్ చేస్తున్న రష్మిక



టాలీవుడ్ ప్రముఖ నటి రష్మికా మందన్నా ప్రస్తుతం గాయం కారణంగా సినిమాలకు దూరంగా ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఈ రెస్ట్ సమయంలో తన ఆలోచనల్లో వచ్చిన మార్పుల గురించి ఆమె ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకున్న ఒక పోస్ట్ ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది.ఎప్పుడూ తీరిక లేకుండా ఉరుకులు పరుగులతో బిజీగా గడిపేవారికి, ఒక్కసారిగా పనులు ఆపేసి విశ్రాంతి తీసుకోవడం మొదట్లో చాలా భయంగా అనిపిస్తుందని రష్మిక తెలిపారు. అయితే, తప్పనిసరి పరిస్థితుల్లో అలా విశ్రాంతి తీసుకోవాల్సి వస్తే.. గతంలో అలా పిచ్చివాళ్లలా పనుల వెనకే పరిగెత్తిన దినాలు ఇప్పుడు తలచుకుంటే మరింత భయంగా అనిపిస్తాయని, బహుశా జీవితం అంటే ఇదేమో అని ఆమె పేర్కొన్నారు. ఎలాంటి అలారాలు పెట్టుకోకుండా శరీరం కోరిన సమయానికి లేవడం, రోజుకు రెండు పూటల మితంగా భోజనం చేయడం, తన పెంపుడు కుక్క 'ఆరా'తో సమయం గడపడం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే పుస్తకాలు చదవడం, పజిల్స్ చేయడం, ఇష్టమైన షోలు చూడటంతో పాటు పాత ఫోటోలు, వీడియోలను నెమరువేసుకుంటూ ప్రశాంతంగా గడుపుతున్నానని చెప్పారు. ఈ కష్టకాలంలో తాను త్వరగా కోలుకోవాలని కోరుకుంటూ అభిమానులు, శ్రేయోభిలాషులు పంపిస్తున్న ప్రార్థనలకు, చూపుతున్న ప్రేమానురాగాలకు ఆమె హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రవీంద్ర పుల్లె దర్శకత్వంలో వస్తున్న యాక్షన్ థ్రిల్లర్ 'మైసా' చిత్ర షూటింగ్‌లో భాగంగా ఒక డ్యాన్స్ సీక్వెన్స్ చేస్తుండగా రష్మిక తుంటి భాగంలో గాయమైంది. వైద్యుల సూచన మేరకు ఆమె కొన్ని వారాల పాటు విశ్రాంతి తీసుకోవాల్సి రావడంతో ప్రస్తుతం పూర్తిగా ఇంటికే పరిమితమయ్యారు.